203434

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

నమ్మకానికి బంగారం, వజ్రములు నగలకు
LKS జ్వాయలర్సు
ఫోన్: 32775
టెలిగ్రాము: GOLDHOUSE
3, N.S.C. బోస్ రోడ్డు, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

100% టెరిలిన్ సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

FOUNDER DESODHARAKA K NAGESWARARAO

ఉదయం *** విజయవాడ, గురువారం 5-2-1970 Regd H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటం 56 సంచిక 300 6 పుటలు 12 పైసలు

"తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్"

రాష్ట్రాసనసభలో కొత్త ప్రతిపక్షం

ప్రాంతీయ కాంగ్రెస్ సభ్యుల నిర్ణయం: కాంగ్రెసేతరుల చేరికకు అవకాశం

స్వతంత్ర సంస్థగా తెలంగాణా పి.సి.సి. నిర్వహణకు తీర్మానం

పార్లమెంటులోని తెలంగాణా కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్షంలో వుండే యోచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 3 :

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెటు సమావేశాలలో "తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్" అనే పేరుమీద తెలంగాణా కాంగ్రెస్ సభ్యులతో కొత్త ప్రతిపక్షం ఏర్పాటు కానున్నది.

తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్‌కు చెందిన సభ్యులు శాసనసభలో 35 మంది, శాసనమండలిలో 12 మంది సభ్యులు వుండగలరని తెలంగాణా కాంగ్రెస్ శాసనసభ్యుల ఉపసంఘం కన్వీనర్ శ్రీ జి. రాజారాం నేడు విలేఖరులకు చెప్పారు.

తెలంగాణకు చెందిన 35 మంది కాంగ్రెస్ ఎం. ఎల్. ఏలు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గానికి ఎదురుతున్న ఉపద్రవాలను ఎదుర్కొనగలరని, ప్రతిపక్షంలో కూర్చోనగలరని కూడా శ్రీ రాజారాం వెల్లడించారు.

శాసనమండలిలో తొమ్మిదిమంది కాంగ్రెస్ సభ్యులతోపాటు ముగ్గురు ఇండిపెండెంట్లు కూడా తమతోచేరి ప్రతిపక్షంగా వ్యవహరించగలరన్నారు.

ఈ ప్రతిపక్షానికి తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ అని నామకరణం చేయాలని తాము ఉద్దేశిస్తున్నామని, దీనిలో కాంగ్రెసేతర సభ్యులు కూడా చేరడానికి అవకాశమివ్వగలమని వివరించారు.

తెలంగాణా కాంగ్రెస్ శాసనసభ్యుల ఉపసంఘం రేపు సమావేశమై తమ యునైటెడ్ నాయకత్వం సమస్య ఎగైరాలపై తుది నిర్ణయం చేయగలదన్నారు.

తెలంగాణా పోటీ కాంగ్రెస్ తీర్మానం

తెలంగాణా పోటీ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ కార్యవర్గం సమావేశమై భవిష్యత్‌లో రాగల పరిణామాలనుబట్టి పునఃపరిశీలన అవసరమైతే మినహా, టి. పి. సి. సి. ని స్వతంత్ర సంస్థగా వుంచాలని తీర్మానించింది.

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సర్వసభ్య సమావేశం గురువారం జరుగనున్నది. దానిముందు ప్రతిపాదించదలచిన చిత్తు తీర్మానాలను అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పెదు పత్రికలవారికి విడుదలచేస్తూ కాంగ్రెస్‌లోని ఉభయపార్టీలకు ప్రత్యేక తెలంగాణా కోర్కె విషయంలోనేకాక, తెలంగాణా వివాద పరిష్కారానికి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలన్న విషయంలో కూడా నిర్లక్ష్యం వైఖరిని చూపుతున్నందున తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని స్వతంత్రసంస్థగా వుంచాలన్న నిర్ణయానికి రావడం జరిగిందన్నారు.

తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రం కావాలన్న వాంఛను లేదా ప్రజాభిమతాన్ని ఎన్నికల ద్వారా తెలుసుకోవాలన్న వాదనను బలపరిచేవారు మరోక తీర్మానంద్వారా తెలంగాణా కాంగ్రెస్ వాదులకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్‌వాదులు తమ ప్రదేశ్ కాంగ్రెస్‌లో చేరి, తెలంగాణా సాధనకు సమైక్యంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేసింది.

తెలంగాణా కాంగ్రెస్ శాసనసభ్యులు ప్రస్తుత రాష్ట్ర మంత్రివర్గానికి మద్దతును ఉపసంహరించుకోవాలని, శాసనసభలో ప్రతిపక్షంగా కూర్చోవాలని తెలంగాణా శాసనసభ్యులు చేసిన నిర్ణయాన్ని మరొక తీర్మానంద్వారా కార్యవర్గం అభినందించింది. 1969 జూన్ సమావేశంలో బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం బర్తరఫ్‌ను కోరినప్పటికి, జాతీయ స్థాయిలో న్యాయం జరగగలదన్న భావంతో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు శాసనసభా కాంగ్రెస్ పక్షంలో సభ్యులుగా వుంటూ వచ్చారని కూడా ఈ తీర్మానంలో వివరణ జరిగింది.

తెలంగాణా కాంగ్రెస్ శాసనసభ్యులందరూ ఇకనుంచి రాష్ట్ర మంత్రివర్గానికి మద్దతును ఉపసంహరించుకోవాలని, శాసనసభలో కొత్తగా ఏర్పడే ప్రతిపక్షంలో చేరాలని విజ్ఞప్తి చేసింది.

పార్లమెంటులో

తెలంగాణా కాంగ్రెస్ నాయకులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ వి. బి. రాజు నేతృత్వాన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య గారిని కలుసుకొని తెలంగాణకు చెందిన పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు సదరు పార్లమెంటు బడ్జెట్ సమావేశాలనుంచి ప్రతిపక్షంలో కూర్చోగలరని స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య ఢిల్లీనుంచి విమానంమీద విజయవాడ వెడుతూ, వెటి ఉదయం బేగంపేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగినప్పుడు తెలంగాణా నాయకులు ఆయనను కలుసుకొని సమాలోచనలు జరిపారు.

తెలంగాణా సమస్యను కేంద్ర నాయకత్వం పరిష్కరించలేకపోయినందున తాము ఈ నిర్ణయానికి రాకతప్పలేదని కూడా ఈ నాయకులు శ్రీ రఘురామయ్యకు వివరించారట.



శ్రీ అణ్ణాదురై స్మారక ప్రత్యేక తపాలాబిళ్ల తొలి అల్బంను కేంద్ర సమాచార, ప్రసారశాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ షేర్ సింగ్ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి విక్రయించినప్పటి ఫోటో.

హర్యానా ఎం. పి. రాజీనామా

చండీఘర్‌పై కేంద్ర నిర్ణయానికి నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 : చండీఘర్‌ను పంజాబుకు దత్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయానికి నిరసనగా హర్యానా కాంగ్రెసు నాయకుడు శ్రీ రిజాక్‌రామ్, రాజ్యసభలో తమ సభ్యత్వానికి రాజీనామాచేశారు. ఒక ప్రకటనలో శ్రీ రిజాక్‌రామ్ ఇలా తెలిపారు "నేను రాజ్యసభ సభ్యత్వానికి తక్షణమే రద్దుకుంటున్నాను. నా రాజీనామాను తక్షణమే ఆమోదించవలసిందని కోరుతూ, రాజ్యసభ, అధ్యక్షునికి పంపుతున్నాను.

—:o:—

పాకిస్తాన్‌లో "ముజాహిద్"లు

మతంపేరిట యుద్ధానికి శిక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 ఒక వేళ యుద్ధం సంభవిస్తే పుంగోవిత దళంగా వ్యవహరించేందుకుగాను ముజాహిద్ (పవిత్ర మత యుద్ధ సైనికులు) దళానికి శిక్షణ ఇచ్చుటకు పాకిస్తాన్ ప్రభుత్వం శిబిరాలను ఏర్పాటు చేసింది.

సరిహద్దు పట్టణమైన కసూర్ సమీపంలో గత ఆదివారం ముజాహిద్ మేళా నిర్వహింపబడినట్లు లాహోరు కేంద్రం నుంచి రేడియో పాకిస్తాన్ ఉర్దూ వార్తా ప్రసారంలో తెలియజేసింది. చుట్టుపక్కల ప్రాంతాలనుంచి వేలాది ప్రజలు ఆ మేళాకు హాజరైనారని ఆ ప్రసారం తెలియచేసింది. మేళాలో ప్రసంగిస్తూ మేజర్ జనరల్ నియాజీ, దేశ రక్షణకు సన్నద్ధంగా వుండాలని పాకిస్తాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇతనికి సుశిక్షితులైన ముజాహిద్‌లు చాలా అవసరం అని అయిన చెప్పారు. మన మంతా ముస్లిములం. పాకిస్తాన్ గౌరవమును ప్రాదేశిక సమగ్రతను కాపాడడం మన ప్రధాన కర్తవ్యం అని అయిన ఉద్బోధించారు.

ఎస్. జి. ఓ. ల సమాఖ్య సమావేశం

ఫిబ్రవరి 9, 10 తేదీలో గుంటూరులో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 4 : రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాలు పదోన్నతి, ఉద్యోగ నిబంధనల విషయమైన కోర్కెల సాధనకు మార్చి 10వ తేదీన జరుగనున్న సమ్మెకు తుది రూపం నిర్ణయించుటకు అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య కార్యవర్గ సమావేశం ఈ నెల 9, 10 తేదీల్లో కాకినాడ ఎస్. జి. ఓ. ల హోమ్‌లో జరుగుతుందని గుంటూరు జిల్లా ఎస్. జి. ఓ. ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దక్షిణామూర్తి శనివారం విలేకరులకు తెలియజేశారు.

ఫిబ్రవరి 8వ తేదీన ఆంధ్రప్రదేశ్ [illegible] కార్యవర్గ అత్యవసర [illegible] జరుగుతుందని అయిన ప్రకటించారు. ఈ సందర్భంగా 9వ తేదీన జరిగే [illegible] సభను జయప్రదం చేయవలసిందిగా [illegible] మూర్తి విజ్ఞప్తి చేశారు. ఆ సభలో ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు, అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరామ్ [illegible] ప్రసంగిస్తారు.

లాటరీ పద్ధతిపై ఇళ్ళ కేటాయింపు

గృహ నిర్మాణసంస్థకు ప్రభుత్వం తాఖీదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థవారు మున్ముందు ఇళ్ళ కేటాయింపు లాటరీ పద్ధతిపై జరపాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్టు తెలుస్తున్నది.

నంజీవరెడ్డినగర్, సంతోషనగర్‌లలో మధ్యరకం ఆదాయవారి గృహాలు 455, అల్పాదాయవర్గాలవారి 636 గృహాలు సంస్థ కేటాయిస్తారు.

—:o:—

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : మహబూబ్‌నగర్‌జిల్లాలో గద్వాల్‌కు సమీపంలోని అలంపూర్ పోలీసుస్టేషన్‌కు చెందిన గ్రామములో రెండు వర్గాల మధ్య సంఘర్షణలో పలుగురు మృతి చెందారని, ముగ్గురు గాయపడ్డారని అధికార వర్గాలనుంచి తెలిసింది. కాల్వ నీటి పంపిణీలో తగాదా ఈ సంఘర్షణకు కారణమని తెలుస్తున్నది.

హర్యానా ఎస్.వి.డి సత్యాగ్రహం

బన్సీలాల్ ప్రభుత్వం రాజీనామా చేయాలని పట్టిడితెచ్చేందుకు నిర్ణయం

చండీఘర్, ఫిబ్రవరి 4 : చండీఘర్‌ను హర్యానాకు ఇప్పించలేకపోయినందుకు బన్సీలాల్ ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరడానికి, గత శని, ఆది వారాలలో రాష్ట్రంలో పోలీసులు జరిపిన తుపాకి కాల్పులనుగూర్చి న్యాయవిచారణ జరిపించవలసిందిగా పట్టిడి చేయడానికి రేపటినుంచి సత్యాగ్రహం ప్రారంభించాలని హర్యానా ఎస్.వి. డి. నేడు నిర్ణయించింది.

ఎస్. వి. డి. శాసనసభ్యులు శిక్షాస్మృతి 144వ సెక్షన్ క్రింద జారీ [illegible] ఉత్తర్వులను [illegible] తారు.

రేపు రోహతకు జిల్లాలో అరెస్టుకానున్న మొదటిజట్టు శాసనసభ్యులలో ముగ్గురు జనసంఘం సభ్యులు శ్రీయుతులు ముల్జీదాంగ్ శాసనసభ జనసంఘం నాయకుడు, డా. మంగళ్‌సేన్ ఉపనాయకుడు, శ్రీ ఎస్.ఆర్. విద్యాలాలని ఎస్.వి.డి. ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ జరిగిన సమావేశానంతరం చెప్పారు.

ముందుగా అవగాహన లేదు

చండీఘర్‌పై కేంద్రం గత వారం ప్రకటించిన నిర్ణయం [illegible] కేంద్రప్రభుత్వానికి, పంజాబ్, హర్యానా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మధ్య ముందుగా ఏర్పాటైన అవగాహన లేదని నేడు ఇక్కడ జరిగిన సమావేశం విమర్శించింది.

హైదరాబాదులో కేంద్రంచే సుమారు 10 వెలగృహాలనిర్మాణం

గృహనిర్మాణ కార్యక్రమాలకు దోహదంగా కార్పొరేషన్: కేంద్రమంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 : పెద్ద నగరాలలో గృహపతి సమస్యకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో పదివేలకన్నా తక్కువ గృహాలను నిర్మించనున్నది.

కేంద్ర హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాటు ప్రతిపాదనను నాలుగవ ప్రణాళికలో భాగంగా కేంద్రప్రభుత్వం నేడు ఆమోదించినట్లు తెలియవచ్చింది.

ఈ కార్పొరేషన్‌కు ప్రారంభంలో 20 కోట్ల రూపాయల పెట్టుబడి వుంటుంది. కేంద్రప్రభుత్వం యిందులో 10 కోట్ల రూపాయలు గ్రాంటుగాను, మిగతాది బుణంగాను యిస్తుంది.

కార్పొరేషన్ స్వరూపం త్వరలో నిర్ణయించబడుతుంది. గృహపతి కార్యక్రమాలకు భారీఎత్తున ప్రోత్సాహమివ్వడమే ఈ కార్పొరేషన్ లక్ష్యం.

గృహపతి కార్యక్రమాలకు రెండువందల కోట్ల రూపాయల ఆదాయమిచ్చి ఏర్పాటు చేయాలన్న హౌసింగ్ మంత్రిత్వశాఖ పథకంలో భాగంగా ఈ కార్పొరేషన్ నిర్వాటు జరుగుతున్నది.

ప్రపంచబ్యాంకు సుమారు 75 కోట్ల రూపాయలు ఈ నిధికి యివ్వగలదని భావించబడుతున్నది. కేంద్రప్రభుత్వం, పెట్టుబడి సంస్థలు మిగతా మొత్తాన్ని సమకూరుస్తాయి.

కేంద్ర హౌసింగ్ శాఖామంత్రి శ్రీ కె. కె. షా కిన్నా రాష్ట్రప్రభుత్వాలతో ఈవారికే చర్చలు జరిపి వచ్చారు. ఇటీవల ఆయన లక్షదీవులు ప్రభుత్వంతో చర్చలు జరిపారు.

బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసులలో ప్రస్తుత ప్రణాళికల ప్రకారం కేంద్రప్రభుత్వం 10 వేల చొప్పున నివాస గృహాలను నిర్మిస్తుంది. హైదరాబాద్ కూడా ఈ పథకం క్రిందికే వస్తుందిగాని, అక్కడ నిర్మించే గృహాల సంఖ్య 10 వేలకన్నా తక్కువగా వుంటుంది.

వర్తమాన వాణిజ్య సౌకర్యాలు

—భగత్ సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 4 : లాటిన్ అమెరికాకు ప్రత్యేక ప్రాంతీయ వాణిజ్య మినహాయింపులు ఇవ్వాలన్న అమెరికా ప్రతిపాదనకు భారత విదేశ వాణిజ్య మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ తన వ్యతిరేకతను వ్యక్తం చేశారని అమెరికా అధికారులకు నిన్న చెప్పడంజరిగింది.

శ్రీ భగత్ అమెరికన్ అధికారులతో 10 నిముషాలపాటు ఫ్రీ ప్రిఫరెన్షియల్ వాణిజ్య సదస్సు జరిపిన అనంతరం స్వదేశానికి తిరిగి వెళ్ళారు.

అభివృద్ధి పథంలోని దేశాలకు ప్రపంచ వ్యాపారంలో మినహాయింపు సౌకర్యాలు కలిగించే విషయం [illegible] భారత్ సిద్ధంగా అయిన వ్యక్తం చేశారని, వ్యాయోగ్య గార్డనర్ హెల్స్ కాని పెల్లర్ సూచించిన విధంగా లాటిన్ అమెరికా ప్రత్యేకంగా అలాంటి ప్రాధాన్యం ఇతర అమెరికాలకు ఎందుకు లేదని అధికారులు చెప్పారు.

ప్రపంచ వ్యాపారంలో ఈ మినహాయింపు [illegible] అనేకంగా ప్రయోజనం [illegible] వాటాలో భారత్ ఒకటి. పారిశ్రామిక దేశాల నుంచి జరుపుతున్న ప్రధాన ప్రతిపాదన తయారైన వస్తువులకు సంబంధించినది మాత్రమే.

ఇక్కడ శ్రీ భగత్ పలికిన విదేశాంగ శాఖ ప్రతినిధి రాబర్ట్ మెక్‌లోస్కీ వ్యాఖ్యానిస్తూ అమెరికాకు భారత ఎగుమతులు [illegible] సౌకర్యాలను గురించి శ్రీ భగత్ వివరించారని చెప్పారు. మినహాయింపు [illegible] వ్యాధిగ్రస్తులకు అమెరికా [illegible] సహాయపడుతుందని [illegible] పెరుగుతున్న తన పారిశ్రామిక శక్తిని వినియోగించుకోవాలని భారత్ భావిస్తున్నదని ఆయన చెప్పారు.

ట్రాన్స్‌పోర్టేషన్ మంత్రాలు, ఖనిజాలు [illegible] సమస్యలు, [illegible] సమస్యగానే మిగిలి వున్నాయని ఆయన చెప్పారు.

4 వ ప్రణాళికలో

ప్రభుత్వ రంగం పెట్టుబడి పెంపు: కేంద్రం ఆలోచన

రాష్ట్రరంగంలో రు. 517 కోట్ల అదనపు పెట్టుబడి రాష్ట్రాలే భరించాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 :

నాలుగవ ప్రణాళికలో ప్రభుత్వరంగంలో 15,879 కోట్ల రూపాయల పెట్టుబడికి కేంద్రమంత్రివర్గం నేడు ఆమోదం తెలిపిందని తెలియవచ్చింది ఈ మొత్తం యిది వరకు అనుకున్నదానికన్నా ఎక్కువ.

మంత్రివర్గం ఆమోదించిన ఈ కొత్త పెట్టుబడులు జాతీయాభివృద్ధి మండలి పరిశీలనకు వెడతాయి. మండలి మార్చిలో సమావేశమవుతుంది.

కేంద్ర మంత్రి వర్గం నేడు ఆమోదించిన ప్రణాళిక స్వరూపం ప్రకారం, ప్రణాళిక మొత్తం పెట్టుబడి నికరంగా 457 కోట్ల రూపాయలు పెరుగుతుంది.

సవరించబడిన ఈ ప్రణాళికను జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో ప్రవేశపెట్టిన అనంతరం ప్రణాళిక పత్రాన్ని ప్రచురించడం జరుగుతుంది.

జాతీయాభివృద్ధి మండలి సమావేశం ఈనెలలో జరగవలసిఉన్నప్పటికీ, కిన్నా రాష్ట్రాలలో సంభవించిన రాజకీయ పరిణామాలు, ఈ నెలలో కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్‌లు సమర్పణ దృష్ట్యా సమావేశాన్ని మార్చివేయాలని వేసినట్లు కనిపిస్తున్నది. మార్చి నెల ప్రథమార్థంలో ఈ సమావేశం జరగవచ్చు.

కేంద్రమంత్రివర్గం మూడు గంటల సేపు ప్రణాళికా పత్రంపై చర్చ జరిపినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ధరల పెరుగుదల, వ్యవసాయిక విస్తరణ కారణంగా వ్యవసాయ రంగంలో ఉత్పన్నమైన అదనపు వనరుల సమీకరణ మార్గాలు మొదలైన వివిధాంశాలు ఈ చర్చలో ప్రస్తావితమైనాయి.

బ్యాంకులలో చాచబడిన పొదుపు మొత్తాలను సమీకరించడానికి గాను, ప్రభుత్వ రంగం సంస్థలకోసం బాండ్లు జారీ చేయాలని ఒక సూచన వచ్చింది.

నిరుద్యోగం తగ్గింపు, గృహ వసతి మెరుగుదల ముఖ్యమైని చర్చలో పాల్గొన్న వారు గట్టిగా చెప్పినట్లు తెలుస్తున్నది.

నేడు సమావేశంలో 1970—71 వార్షిక ప్రణాళిక పరిశీలనకు రాలేదు. ఫిబ్రవరి 28 న లోకసభలో బడ్జెట్ ప్రతిపాదించబడిన అనంతరం ఈ ప్రణాళిక పరిశీలన స్పష్టంగా తెలుస్తుంది.

రెండవ ఏడాది వార్షిక ప్రణాళికలో కలిపి కేంద్ర రంగంలో 250 కోట్ల రూపాయల మేరకు పెట్టుబడి పెరగగలదని భావించబడింది.

రాష్ట్రాలు ఈ ఏడాది ప్రణాళికలో సమకూర్చిన దానికన్నా 1970—71 ప్రణాళికలో 2 వందల కోట్ల రూపాయలు హెచ్చు సమకూర్చగలవని భావించబడుతున్నది.

ఆయితేదీనివల్ల, కేంద్రం అదనపు సహాయమేమీ రాష్ట్రాలకు లభించదు. మొత్తంలో నాలుగవ ప్రణాళిక కాలంలో రాష్ట్రాలకు కేంద్ర సహాయంగా 3500 కోట్ల రూపాయలను మా వరకే నిర్ణయించడం జరిగి వున్నది.

ఆయిదవ ఫైనాన్స్ సంఘం సిఫార్సుల ప్రకారం రాష్ట్రాల ఆదాయాల పరిస్థితి మెరుగుపడినందున, రాష్ట్ర రంగంలో 517 కోట్ల రూపాయల అదనపు మొత్తాన్ని రాష్ట్రాలే భరించుకుంటాయి.

సౌరాష్ట్ర కాలేజీ టీచర్లపై ఆంక్షలు

రాజకోట, ఫిబ్రవరి 4: సౌరాష్ట్ర విశ్వవిద్యాలయం సిండికేట్‌వారు, అనుబంధ కళాశాలల టీచర్లు రాజకీయ పార్టీలలో చేరడాన్ని, రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనడాన్ని నిషేధిస్తూ తీర్మానించారు. ప్రస్తుతం గవర్నమెంటు కాలేజీ టీచర్లకు మాత్రమే ఈ నిషేధం వర్తిస్తున్నది.

బీహార్‌లో కొత్త కాంగ్రెసుచే ప్రభుత్వం: దరోగారాయ ప్రకటన

మిషికని కార్యక్రమం రూపల్పనకు కృషి జరుగుతున్నట్టు వెలడి

పాట్నా, ఫిబ్రవరి 4:

బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటు చేయగలమని విశ్వాసం యిస్తూనే కొత్త కాంగ్రెస్ శాసనసభ్యులతోనే ఇకనూరిం చని, ఇతర రాజకీయపక్షాలతో కలిసి పనిచేస్తే కనీస కార్యక్రమం రూపొందించడానికి కృషి జరుగుతున్నదని, పార్టీ నాయకుడు శ్రీ దరోగాప్రసాద్ రాయ్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ రాయ్ కృషి [illegible] ఎస్. పి. జాతీయ కార్యనిర్వాహక వర్గపు బందోబస్తు నిర్ణయించింది.

తాము నిన్న కమ్యూనిస్టు, బి. కె. డి, సోషలిస్టులతో, జార్జ్‌ఫెర్నాండెజ్ పార్టీలతో డివిడిగా చర్చలు జరిపామని శ్రీ రాయ్ తెలియజేశారు.

[illegible] వి, శాసనసభను రద్దు చేయాలని గవర్నర్ శ్రీ నిత్యానందకన్‌కు కోరినట్లు సోషలిస్టు నాయకులు శ్రీ కర్పూరీ ఠాకూర్ ప్రముఖంగా ప్రచురించిన వార్త పూర్తిగా నిరాధారమని, పెద్దకొడుకు ఎట్టంచేదిగా వున్నదని సెంట్రలూ బీహార్ రాజభవన్‌నుంచి నేటి ఉదయం ఒక పత్రికా ప్రకటన వెలువడింది.

రాష్ట్రపతి పాలన పొడిగింపు వార్త ఖండన

బీహార్ రాష్ట్రపతి పాలనను పొడిగించ [illegible]

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 5వ తేదీన ఇబ్రహీంపట్నం వెళ్ళి రాత్రికి రాజధానికి తిరిగివస్తారు.

స్మరణము



మా తండ్రి శ్రీ పోలవరపు పున్నయ్య గారు
పి. 30 1—70 శుక్రవారం రోజున స్వర్గస్థులైనారు.
ది 8 —2—70 ఆదివారం విజయవాడ గాంధీనగరంలో వారిబిడ్డడు శ్రీ చలసాని ఉమామహేశ్వరరావు (చిట్టిబ్బాయి) గారి వసతి గృహమందు పెదకర్మ జరుపబడును గాన తెలియపర్చబడినది.

బంధువులు
అడ్డుమిల్లి లక్ష్మమ్మ
పున్నయ్యలు శకుంతలాదేవి
లింగం సమాంతలీదేవి
చలసాని అన్నపూర్ణ

విజయవాడ-8
తేది 9—2—70

వాయిదాలలో ట్రాన్సిస్టరు
ప్రపంచ ఖ్యాతిగాంచిన
నేషనల్ -70
3 బాండ్, ఆల్‌వేవర్లు
మీ ఇంటిలో ప్రత్యక్షము. గ్యారంటీతో నెలకి రు 10/- వాంగి
ఆలస్యం పొందండి దరి పట్టికకు, సమాచారానికి వెంటనే వ్రాయగలము.
TELE CENTRE (E) P. B. 1484 DELHI

కావలెను

క్రెడిట్ పద్ధతిన వస్త్రాలు, అల్లికం బనీన్లకు ఆర్డర్లు పొందుటకు సేల్సు ఏజెంట్లు / ప్రతినిధులు కావలెను. నెలకు రు. 850/- ఆర్జించవచ్చు. [ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.] వివరములకు

S. G. Cloth Dealers,
Kotwal Ramaiah Street,
Mysore—1.

ది చోడవరం కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, గోవాడ (విశాఖపట్నం జి॥)

టెండరు నోటీసు

ఉక్కు ట్రబెస్ నిర్మాణమునకై అందుకొనబడు టెండర్లు దాఖలుచేయుటకై ఇదివ్యుడు తేది 10-2-70 వరకు పొడిగింపబడినది. టెండర్లు ఆదేదినము సా. 4-30 గంటలకు తెరువబడును.

(సం) మహమ్మద్ జమాదీన్, బి. ఎ. ఎస్.
ఆఫీసర్ ఇన్‌చార్జి.
గోవాడ, తేది: 31-1-70.

మద్రాస్ 9 వ అసిస్టెంట్ సి. సి. వి

O.S. No. 1479/1969

వాది: పి.ఎన్. అయలనాయుడు.

ప్రతివాది: మన్నూరు వెంకటరెడ్డి [S/O పిచ్చిరెడ్డి] అలమేలుమంగాపురం, వెరువు క్రింద, రాజవల్లి పోస్టు, కడపజిల్లా.

మన్నూరు వెంకటరెడ్డికి—ప్రామిసరీనోటు బాకీ రు. 4830/- రాబట్టుకొనుటకై వాది దాఖలుచేసిన పై దావా తేది 14-2-70 ఉ. 11 గంటలకు వివారించబడును. ఆనాడు కోర్టుకు నీవు హాజరు కానిచో దావా నిపరీక్షంగా తీర్మానింపబడును.

ఐ. ఎస్. రంగస్వామిఅయ్యంగార్,
వాది తరపు అడ్వకేట్.

మద్రాస్ స్మాల్‌కాజెస్ III వ కోర్టు

దావా నం. 5019/1969

వాది: మెసర్స్ హిందూస్థాన్ మెషీన్ (ప్రాప్స్). ప్రతివాదులు: మెసర్స్ వెంకటేశ్వర సా మిల్ తరపున ప్రొప్రయిటర్ భద్రయ్య ఆదాలు.

[1] మెసర్స్ వెంకటేశ్వర సామిల్ [ప్రొప్రయిటరీ కన్‌సర్న్] [2] శ్రీ భద్రయ్య ఆదాలు, కాలపాస్తి, చిత్తూరుజిల్లా.

రు. 295-03 లను, ఖర్చులతోరాబట్టుకొనుటకై వాది దాఖలుచేసియున్న పై దావా ప్రతివాదులు కోర్టుకు హాజరగుటకై తేది 7-2-1970 కి వాయిదా వేయబడియున్నది. అట్లు హాజరుకానిచో, దావా ఎక్పార్టీగా తీర్మానింపబడును.

అయ్యర్ & డోలియా అండ్ వి. ముని,
వాదుల తరపు అడ్వకేట్లు.

ది చోడవరం కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ (విశాఖపట్నం జిల్లా)

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనికి, రు. 1000 బ్యాంక్ డ్రాఫ్ట్ రూపములో సెక్యూరిటీడిపాజిట్ క్రింద చెల్లించి, సదరు డ్రాఫ్ట్ జత పర్చిన సీల్డు టెండర్లు తేది 10-2-70 సా॥ 4 గంటలవరకు దాఖలుచేసికొనగోరదగినది. చెలుకు రవాణాకు అవసరమైన పదిటన్నుల మిరియము అరుటన్నుల కాపిటోగా లారీలు సప్లయిచేయుటకై నిడిపిడిగా కొటేషనులు పంపగోరదగినది. కోటు చేయు రేట్లను టన్ను ఒకటికి—పైలు ఒకటికి అను పద్ధతినగా మరియు రోజు ఒకటికి అను పద్ధతినగా తెలియపర్చవలెను. టెండర్లు తమ లారీలను 1970 ఏప్రిల్ ఆరునుండి యూనిసైట్ ఆఫీసులలో వుంచుటకు అంగీకరించవలెను. టెండరు షెడ్యూళ్ళు పెట్టు ఒక టికి రు. 5/-వంతున చెల్లించి యీఆఫీసు నుండి పొందవచ్చును. టెండర్లు తేది 10-2-70 సా. 4-30 గంటలకు తెరువబడును.

మహమ్మద్ జియావుద్దీన్, బి.ఎ.ఎస్.
ఆఫీసర్ ఇన్‌చార్జి
గోవాడ, తేది 31-1-70.

దక్షిణ రైల్వే

గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. 33

ఈ క్రింద తెలిపిన పనులకు సీలువేయబడిన టెండర్లు 16-2-70 తేదీ సా॥ 3-00 గం॥ వరకు అందుకొనబడి అదేదినము సా॥ 3-30 గంటలకు తెరువబడును.

పని వివరము: గుంతకల్లు నందు సిబ్బంది నివాసగృహముల మరమ్మతులకు ప్రత్యేక మరమత్తులు.

పని విలువ సుమారు రు. 62,000.

టెండరు ఫారం ఖరీదు (తిరుగుబడు రాదు) క్రింద రు. 10/-(పదిరూపాయలు మాత్రం) లను డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి లేక దక్షిణ రైల్వే మీద రోడ్ స్టేషన్ సూపరింటెండెంటుగారి పర్చించి పొందిన రశీదును టెండరు ఫారమ్ సబ్మిట్ చేసి పంపబడు దరఖాస్తులకు జతపర్చి పంపవలెను.

టెండరు ఫారములు 13-2-70 తేదీన మ॥ 12 గంటలవరకే వారివేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు
(వర్క్స్)/గుంతకల్.

ఇజ్రేల్ దాడులు విరమించనిచో సైనికజోక్యం: రష్యా హెచ్చరిక

పాశ్చాత్య అగ్రరాజ్యాలకి సోవియెట్ ప్రధాని కోసిగిన్ లేఖలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 4 :

ఇజ్రేల్ దాడులు విరమించకపోతే యుద్ధప్రాంతంలో ప్యాసైనికంగా జోక్యం కలిగించుకోవలసి వస్తుందని, సోవియెట్ ప్రభుత్వం, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులను హెచ్చరిస్తూ లేఖలను పంపినట్లు తెలిసింది.

రష్యా పంపిన ఈ లేఖలను గురించి అమెరికా, బ్రిటన్ ఫ్రాన్సులు మధ్య ప్రాచ్యంలో సోవియెట్ జోక్యం కలిగించుకోంటే ఉన్నపట్టు మధ్యే సమాధాన పరిష్కారాన్ని గురించి తీవ్రంగా అలోచిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది.

తరా హెచ్చరిస్తూ రష్యా లేఖలను పంపడంలో ఉద్దేశ్యం ఇజ్రేల్‌కు అమెరికా ఇస్తున్న అయుధాలను ఇవ్వకుండా చేయాలని అయి ఉంటుందని వూహిస్తున్నారు. ఏమైనా ఇందువల్ల ఇజ్రేల్-అరబ్ రాజ్యాల మధ్య నిర్వుడి వున్న ఉద్రిక్త పరిస్థితిని రష్యా ఉపయోగించేసినట్లు కాలోదా కూడా బాగా అనుమానిస్తారు.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులకు ఒకేరకంగా పంపిన లేఖలలో రష్యా, ఇజ్రేల్‌కు అమెరికా అయుధాలు సరఫరా అవడాన్ని విమర్శించిందని తెలుసు.

వల్ల ఈజిప్ట్, జోర్డాన్ సిరియాలపై ఇజ్రేల్ మరింత తీవ్రంగా దాడులు చేయడానికి ప్రోత్సహించినట్లు అవుతుందని రష్యా హెచ్చరించిందని తెలిపింది.

ఇజ్రేల్‌కు ఎఫ్ 4 ఫాంటమ్ విమానాలను, ఎ. 4 స్కైహాక్ విమానాలను నష్టాలు చేసే విధముగ వెల రోజులలో నిర్మాణిస్తానని మొన్న శుక్రవారం నాడు అమెరికా అధ్యక్షుడు పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించిన తరువాత వారాంతాన సోవియెట్ ప్రభుత్వం పాశ్చాత్య అగ్ర రాజ్యాలు వహించిన ధోరణి ఈ లేఖలు వంపించుట.

క్రితం శనివారం నాడు సోవియెట్ లేఖ అమెరికా అధ్యక్షునికి అందింది. ఆ పై అమెరికా ప్రభుత్వం లండన్, పారిస్ లకు తీవ్ర సంగతి తెలియజేసింది. నిన్న బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు, ఫ్రెంచి అధ్యక్షుడు పాంపిడోకు రష్యన్ లేఖలు అందాయి.

పాక్ రాజధాని ప్రాంతంలో సైన్యం గస్తీ

కార్మికుల సమ్మె సందర్భంగా

కరాచీ, ఫిబ్రవరి 4 : వామపక్ష నాయకత్వాన గల ట్రేడ్ యూనియన్‌లు సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇచ్చిన దరిమిలా జనరల్ యూహ్యాఖాన్ ప్రభుత్వం పాకిస్తాన్ రాజధానిలోని కీలకమైన పారిశ్రామిక ప్రాంతాలలో నిన్న సైన్యాన్ని కాపలా పెట్టింది.

కరాచీ పోలీసులలోని లాంఠీలు ధరించిన వారి నుండి కార్మికులు కర్రలు చేతధరించి ప్రదర్శనలు జరిపారు. ఫ్యాక్టరీ గేట్లపై ఎర్ర పోస్టర్లు అతికించారు. తమ జీతాలు పెంచాలని కోరుతూ కార్మికులు సమ్మె చేస్తున్నారు.

సమ్మె పాక్షికంగా విజయవంతమైనదనీ, ఇంత వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని తెలుస్తున్నది.

జనరల్ యూహ్యాఖాన్ మొన్న శుక్రవారం, పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్లతో సమావేశం జరిపి ఇటీవలి రాజకీయ, కార్మిక అశాంతి దృష్ట్యా శాంతి భద్రతల రక్షణ చర్యలకు ఉత్తర్వు చేశారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ ఫిబ్రవరి 20 నుంచి 22 వరకు కరీంనగర్ జిల్లా శిరిసిల్లలో జరుగుతుంది. దీనికిఆహ్వాన సంఘం అధ్యక్షులుగా శ్రీ కె. భూమయ్య అడ్వకేట్ ఎన్నికైనారు.

కొడిపాక ఘనం ఇరిగేషన్ పథకం

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.రాజు చేశంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : రైతులు తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి ఆహారధాన్యోత్పత్తితోపాటు వాణిజ్యపు పంటలు పండించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు పెద్దపల్లి పంచాయతీ సమితిలోని కొడపాక గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేస్తూ చెప్పారు. ఈ పథకానికి ఏడు లక్షల ఖర్చు అవుతుంది. దీనిక్రింద పెద్ద ఎకరాలకు ఇరిగేషన్ వసతి సమకూరుతుంది. వరంగల్—కరీంనగర్ కలెక్టరు శ్రీ ఎ. పి. రామారావు, ఇప్పటి కలెక్టరు శ్రీ ఎస్. చక్రవర్తి పాల్గొన, ఉత్సాహం, పట్టుదలతో ఈ పథకం రూపొందింది.

పంచాయతీరాజ్య కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. రామేశన్, పెక్కుమంది ఇతర రాష్ట్ర, జిల్లా అధికారులు ఈ సభలో పాల్గొన్నారు. వీరందరికీ కలెక్టరు స్వాగతం చెబుతూ, వేసవిలో ఈ పథకంపూర్తిచేయడానికి అనువుగా రాష్ట్ర అభివృద్ధి బోర్డువారు దీనిని వెంటనే పంజూరు చేయాలని కోరారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. జగపతిరావు ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ పథకం మెదకు జిల్లా మొత్తానికి వర్తింపజేయగల దన్నారు. జిల్లాప్రజల న్యాయమైన అవసరాలు తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

——:o:——

గవర్నరు పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : గవర్నర్ శ్రీ ఖండూభాయిదేశాయ్ 22వ తేదీన విమానంలో బొంబాయి మీదుగా అహ్మదాబాద్ వెడతారు. మార్చి 3 వరకు అక్కడ ఉండి 5వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

హర్యానాలో పూర్తి ప్రశాంత పరిస్థితి

అధికార పకటన : చట్టధిక్కారాలపై తీవ్ర చర్యలు గైకొంటామని బన్సీలాల్ పకటన

పంచకుల, ఫిబ్రవరి 4 :

హర్యానాలో పరిస్థితి యింకా మెరుగుపడిందని, యిప్పుడు "పూర్తిగా అదుపులో వున్న"దని, నేటి సాయం అధికారికంగా తెలియజేయబడింది.

రాష్ట్రంలోని రైలు, బస్సు సర్వీసులలో చాలా భాగం పునరుద్ధరించబడినాయి. దుకాణాలు, వాణిజ్య సంస్థలు తెరవబడ్డాయి. అయితే విద్యా సంస్థలలో అల్పాధిక భాగం మాత్రం మూతపడే వున్నాయి.

నిన్న రాత్రి కురుక్షేత్రలో కొందరు స్కూలు, సాదా దుస్తులలో వున్న ఒక పోలీసు అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను కొట్టారు. ఈ సందర్భంగా పోలీసులు కొందరు విద్యార్థులపై కేసు నమోదు చేశారని అధికారికంగా తెలియజెప్పింది.

చండీఘర్ సమస్యపై కేంద్రం తన నిర్ణయాన్ని ప్రకటించిన అనంతరం గడచిన శనివారంనుంచి అల్లర్ల సందర్భంగా సుమారు 11 వందల మంది వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది.

హర్యానా మంత్రివర్గం నేడక్కడ సమావేశమై రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని గురించి చర్చించింది.

ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పరిస్థితి ప్రశాంతంగా వున్నదని పేర్కొన్నారు.

శనివారం, ఆదివారం నాడు జరిగిన అల్లర్ల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పులపై మేజిస్ట్రేటు దర్యాప్తుకు ఉత్తరువు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

హర్యానా జనసంఘం రేపటి నుంచి ప్రారంభించనున్న ఆందోళన పై ప్రశ్నకు జవాబిస్తూ, చట్టాన్ని ఎవరు ధిక్కరించినా తీవ్ర చర్య గైకొనబడుతుందని శ్రీ బన్సీలాల్ స్పష్టం చేశారు.

నక్సలైట్ పీడిత ప్రాంతాల పోలీసులు

రాష్ట్ర హోం మంత్రి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : హోంమంత్రి శ్రీ జలగంవెంగళరావు శ్రీకాకుళంజిల్లా నీలకంఠపురంఆదివాసుల సభలో ప్రసంగిస్తూ, వచ్చే నాలుగేళ్లలోనుఆదివాసుల సంక్షేమానికి పదికోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేయగలదని వివరించారు. నక్సలైట్ల కార్యకలాపాలలో పోలీసులు నిర్వహిస్తున్న పాత్రను స్థానికులు గుర్తిస్తున్న దుకః పార్శ్వపక్షటించారు. స్థానికులు కోరేమేరకు నక్సలైట్ పీడిత ప్రాంతాల నుంచి పోలీసుదళాల ఉపసంహరణ జరగదని కూడా హామీ ఇచ్చారు.

——:o:——

తెలంగాణా హైస్కూలు విద్యార్థుల అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4: తెలంగాణా హైస్కూలు విద్యార్థుల యూనియన్ ప్రతినిధివర్గం శ్రీ ఆలీ రజా, జీతాల బకాయిలు చెల్లింపును గురించి విద్యాశాఖ డైరెక్టరుకు వినతిపత్రం సమర్పించారు.

మల్టీపర్పస్ హైస్కూళ్ల విద్యార్థులు తెలంగాణా ఉద్యమం కారణంగా, 1969 జూన్‌నుంచి సెప్టెంబరు వరకు పాఠశాలలు మూతపడి వున్నా ఫీజులు విధిగా వసూలు చేశారని, బీదవిద్యార్థులకు ఇది చాలా కష్టమని కనక ఇలాంటి వసూళ్లు చేయరాదని ఈ వినతిపత్రంలో వీరు కోరారు.

——:o:——

డా. సి. వెంకటేశ్వరరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : డాక్టర్ సి. వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వాహక మండలి సభ్యులుగా రిజిస్టర్డ్ పట్టభద్రులనుంచి ఎన్నికైనారు.

మంత్రి శ్రీ వాసుదేవరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : సమాచార శాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు 7వ తేదీన కోడాడ వెళ్లి 8వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

రాష్ట్రంలో కళాశాల విద్యాసంస్కరణ

ప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘం సదస్సు సూచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : ఆర్టు కళాశాలల పాలన నిర్వహణలో మార్పు తీసుకుని రావలసిందిగా, ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘంవారు ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘంవారు, ఆంధ్రప్రదేశ్‌లో కళాశాల విద్య, నిర్వహణ అంశంపై జరిపిన సదస్సు ముగింపు సందర్భంగా, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఉన్నత విద్యగురించి ప్రత్యేకంగా డైరెక్టరేట్ ఏర్పాటు చేసినందుకు సదస్సులో హర్షం వ్యక్తం చేశారు. ఈ డైరెక్టరేట్‌లో ఆఫీసర్లు అందర్నీ, కళాశాల సిబ్బందినూంబ్రనియమించాలనీ, వారికి కళాశాల విద్యకి సంబంధించిన సమస్యలు బాగా ఆకళింపు అవుతాయనీ ప్రభుత్వానికి ఈ సదస్సు విజ్ఞప్తి చేసింది.

పరిపాలనకు సంబంధించి, విద్యకు సంబంధించి సమానమైన ప్రమాణాలు నిర్ధారణకు జూనియర్ కళాశాలలను, ఉన్నత విద్యాశాఖ హయ్యర్ ఎడ్యుకేషన్‌లో భాగంగా చేయాలనీ, జూనియర్ కళాశాలలను యు. జి. సి. పర్యవేక్షణ క్రిందకు తేవాలనీ సిఫార్సు చేయబడింది. జూనియర్ కాలేజీలలో అన్ని ఉద్యోగాలకు, ఇప్పుడు ఉన్న పోస్టుగ్రేడు కాలేజీలనుంచి సిబ్బందిని నియమించాలని కూడా సిఫార్సు చేశారు.

పాట్య ప్రణాళికలో తరుచు మార్పులు చేయటం మానాలని కూడా సిఫార్సు చేశారు.

లెక్చర్లు తరగతులలో బోధన, ట్యుటోరియల్సు, రికార్డులు దిద్దటం, ప్రాక్టికల్స్ సహా, వారానికి 14 పీరియడ్‌లు గరిష్ఠ పరిమితిగా నిర్ణయించి చేయాలని ఈ అధ్యాపక సంఘాల సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి తమ ముగింపు ఉపన్యాసంలో సదస్సు చేసిన సూచనలు అమలు చేయగల మని హామీ ఇచ్చారు.

సమస్యల చర్చకు డిపార్టుమెంటు అధికార్లు, అధ్యాపక సంఘం ప్రతినిధులు అప్పుడప్పుడు సమావేశం జరపటం బాగుంటుందని ఆయన సూచించారు.

——:o:——

4 వ పరిణామశిక్షణలో మత్స్యపరిశ్రమ

కొచిన్, ఫిబ్రవరి 4 : నాలుగవ ప్రణాళికలో మత్స్య పరిశ్రమకు ప్రస్తుతానికి రు. 83.57 కోట్లు కేటాయించారనీ, మూడవ ప్రణాళికలోని మొత్తంకన్నా ఇది సుమారు మూడు రెట్లు అనీ కేంద్ర వ్యవసాయ, ఆహార శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. జెండే చెప్పారు.

నాలుగవ ప్రణాళికలో కేటాయించిన మొత్తంలో రు. 49.57 కోట్లు రాష్ట్ర ప్రభుత్వాల రంగంలోను, మిగిలినది కేంద్ర రంగంలోను ఖర్చు చేస్తారు.

అజయ్ ముఖర్జీ పై శ్రీ బసు ఆరోపణలు

కలకత్తా, ఫిబ్రవరి 4 : పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ఐక్యసంఘటన ప్రభుత్వ విచ్ఛిత్తికి దారితీసేవిధంగా వ్యవహరిస్తున్నారని ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ఆరోపించారు. తాను ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో ఈ ఆరోపణను వివరించారు.

శ్రీ బాసు ముఖ్యమంత్రిపై ఈ దిగువ ఆరోపణలు చేశారు :

(1) గజోల్ పోలీసు స్టేషన్ నిర్వహణాధికారి బదిలీ విషయంలో మీరు జోక్యం చేసుకోవడం సక్రమం కాదు.

(2) మాల్దా జిల్లాలో కొన్ని క్రిమినల్ కేసుల ఉపసంహరణ విషయంలో మీరు అక్రమంగా జోక్యం చేసుకున్నారు.

(3) గజోల్ పోలీసు స్టేషన్ గురించి జనవరి 2న నేను వ్రాసిన లేఖకు మీరు జవాబు వ్రాయలేదు. సరైన కారణం చెప్పలేదు.

(4) మీ ఆఫీసు, నా ఆఫీసుకు ప్రక్కనే వున్నప్పటికీ, దారినంత వ్యవధి వున్నప్పటికీ, మీరు గజోల్ వ్యవహారం గురించి నాతో చర్చించలేదు.

(5) గజోల్ వ్యవహారంలోగల అన్ని సమస్యలను గురించి చర్చించడం, నష్టం సంప్రదించడం మానివేసి, కార్యక్రమ నిబంధనలోని 29(3) నిబంధన క్రింద మీరు అనవసరం, అనాంధనీయం, చట్టవిరుద్ధం అయిన, సమర్థనీయంకాని ఉత్తర్వులు జారీచేసి, ప్రభుత్వ ఉద్యోగవర్గాలలో క్రమశిక్షణారాహిత్యాన్ని పెంపొందించి, వారిలో అసమ్మతిని ప్రేరేపించారు.

(6) మీ బంగ్లా కాంగ్రెస్‌కు సంబంధించిన ఏదో రాజకీయ లక్ష్యం కోసం శ్రీ సుకుమార్‌రాయ్ (బంగ్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పదవినుంచి తొలగించబడిన వ్యక్తి) కార్యకలాపాలపై విభిన్న రీతులలోనిర్ణయాలు పోలీసు శాఖను కోరి, తద్వారా మీరు ప్రభుత్వాన్ని ఇబ్బందిలో పెట్టారు.

(7) చక్కెర పరిశ్రమల కంట్రోల్ నియమానికి సవరణలో వాణిజ్య, పారిశ్రామిక శాఖలో మీ బంగ్లా కాంగ్రెస్ సాగించిన విజాయిపరిని తప్పిస్తే, చర్యలను మీరు ఆరికట్టలేకపోయారు.

"మీరు ముందులోని ఏ ఆరోపణను ఖండించలేదు. అంతేకాక మీరు మిమ్మల్ని సమర్థించుకోలేకపోయారు. పై వ్యాఖ్యలు అనవసరం. మీ ప్రస్తుత ఉత్తరప్రత్యుత్తరాలలో యిది అభిరుచికాగిందనుకుంటున్నాను. నేను సాధించిన ఫలితాలు నాకు సంతోషం కలిగిస్తున్నాయి" అని శ్రీ బాసు పేర్కొన్నారు.

తాము అధికార రహస్యాలేవీ వెల్లడించ లేదని, ముఖ్యమంత్రి పైఖరి "చెప్పుకోదగ్గ విధంగా వున్నదని ఆయన అన్నారు.

"అసత్యవాదులు ప్రచారం చేయడం, నిజాయితీరహితమైన చర్యలు సాగించడం సాగుతూనే వుంటుంది. మీరేమో అధికార రహస్యాల చట్టంక్రింద ఆక్రియం తీసుకుంటారు అని శ్రీ బాసు పేర్కొన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు : అధికార రహస్యాల చట్టం అనేది నిజాయితీరహిత తత్వానికి కవచంగా ఉద్దేశించబడలేదని నేను మిమ్మలను హెచ్చరిస్తున్నాను. రహస్యం కాపాడడం అంటే, నిజాయితీరహితమైన చర్యలు జరుగుతున్నప్పుడు మౌనం పాటించాలని అర్థంకాదు. నిజాయితీరహితమైన చర్యలను బహిర్గతం చేయడం, వాటి అవాంఛనీయతను తుత్తునియలు చేయడం ప్రతిపౌరుని కర్తవ్యం.

వాణిజ్య, పారిశ్రామిక శాఖలో మీ బంగ్లా కాంగ్రెస్ సమాచారాలు చేసిన అవినీతిని బహిర్గతం చేసి నేను నేరం చేశానని మీరు భావిస్తే, మీరు మీ యిష్టం వచ్చినచర్య గైకొనవచ్చు. మీ బెదిరింపులు చూసి నేను బెదిరిపోను. నేను నాంధించిన విలువల కోసం చెప్పుకోదగ్గంత కాలం నేను జైలులో గడిపి వున్నాను.

ముఖ్యమంత్రిగాని, బంగ్లా కాంగ్రెస్‌గాని గైకొన్న అన్యాయపు చర్యవల్ల ఐక్యసంఘటన విచ్ఛిన్నమైతే, ప్రస్తుత ప్రభుత్వ స్థానంలో కొత్త ప్రభుత్వం నెలకొల్పడానికి ప్రజలనుంచి తిరిగి ఆదేశం పొందడం అవసరమని తాము బహిరంగసభల్లో చెప్పినమాట నిజమేనని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

దీనికి మీరు ఎందుకు అభ్యంతరం పెడుతున్నారో నాకు అర్థం కాకుండా లేదు. మీరు, అత్యంత పేదలలో మీ ఉన్నతి న్యాయస్థానంగా చెప్పుకునే ఇన్సూరెన్స్ [illegible] విజ్ఞప్తులు చేయడం మీకు అలవాటు. మీ ఉన్నత న్యాయస్థానంలో విజ్ఞాపనే నేను నా బహిరంగ ప్రసంగాలలో ప్రస్తావించాను. అత్యున్నత ప్రాముఖ్యత గల విషయంలో, మీ ఉన్నత న్యాయస్థానం సరైన తీర్పు ఇస్తుందని మీరు అనుకోలేదా? నిష్పాక్షం అని శ్రీ బాసు పేర్కొన్నారు.

దేశంలోని అన్ని మతాల వారిని 'భారతీయం' చేయాలి

— ఎన్. జి. గోరే సూచన

బరోడా, ఫిబ్రవరి 4 : దేశంలోని హిందువులతోసహా అన్ని మతాల వారిని భారతీయం చేయడం అవసరమని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. గోరే నిన్నక్కడ అన్నారు.

అల్పసంఖ్యాక వర్గాలను మాత్రమే భారతీయం చేయాలని జనసంఘం వివాదమెచ్చినదని ఆయన విమర్శిస్తూ, ఈ వివాదంలో పసలేదని, అందుచేత జనసంఘం గుట్టు మట్టులను బహిర్గతం చేయాలని అన్నారు.

పి. ఎస్. పి. దళపు జాతీయ మహాసభలో శ్రీ గోరే అధ్యక్షోపన్యాసమిస్తూ, భారత్‌లోని అన్ని మతవర్గాలవారు జాతీయ సమైక్యతకు, భారతీయతకు ఇచ్ఛాపూర్వకంగా కాని లేదా బలవంతంగాకాని బద్ధులై వుండేటట్లు చేయడం అవసరమని చెప్పారు.

అన్ని మతవర్గాల ఉనికి సహజీవనాన్ని గుర్తించి పాటించడమే ఐక్యత అనిపించుకుంటుందనీ, అందుచేత హిందువులతోసహా అన్ని మతవర్గాల వారిని భారతీయం చేయడం సమంజసమని శ్రీ గోరే పేర్కొన్నారు.

కరాచీలోను, తూర్పుపాకిస్తాన్‌లోను ఇటీవల జరిగిన కలహాలనుబట్టి మతం కక్కుటే ప్రజలను సమైక్యపరచజాలదని బోధపడగలదన్నారు.

మతం, జాతి అనే సంకుచిత దృక్పథంతో ప్రజలు జీవిస్తే ఎన్ని శతాబ్దాలు గడచినా ఐక్యత అనేది అసాధ్యమని ఆయన పేర్కొనిండారు.

ఉత్తరప్రదేశ్‌లో త్రిపాఠీకి 125 మంది ఎం.ఎల్.ఏలమద్దతు

లక్నో, ఫిబ్రవరి 4 : ఉత్తరప్రదేశ్‌లో ప్రధాని అనుకూల కాంగ్రెస్ శాసన సభా పక్షం నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠీకి 125 మంది శాసన సభ్యులు నిన్న తమ మద్దతు తెలిపారు.

ఇందులో 120 మంది కాంగ్రెస్ సభ్యులు వున్నారు. మిగిలిన అయిదుగురు ఇటీవలే త్రిపాఠి వర్గంలో చేరారు.

నిన్న సాయంకాలం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సమక్షంలో జరిగిన శాసన సభా పక్షం సమావేశంలో కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణపై విశ్వాసాన్ని ప్రకటించారు. త్రిపాఠి వర్గంలో చేరిన అయిదుగురులో ఇద్దరు జనసంఘానికి, ఒకరు రిపబ్లికన్ పార్టీకి, ఒకరు స్వతంత్ర పార్టీకి చెందినవారు.

బెర్ట్రాండ్ రస్సెల్‌కు ప్రధాని జోహార్లు

లక్నో, ఫిబ్రవరి 4 : చరిత్రలోని గొప్ప తత్వవేత్తలు, నిస్వార్థవాదులు అయినవారిలో ఒకరు నిష్క్రమించారని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న బెర్ట్రాండ్ రస్సెల్‌కు జోహార్లర్పించారు.

బెర్ట్రాండ్ రస్సెల్ తన సమకాలీనుల కంటే ఎక్కువ ఆనుభూతి చెందారని, ఎక్కువ దూరదృష్టితో వ్యవహరించారని, జార్జ్ బెర్నార్డ్ షా మరియు రెండు శతాబ్దాల క్రితమే ఆయన అన్నారకాల మేధావులను బట్టబయలుచేసి నూతనోదీప్త సృష్టికి పాటుపడ్డారని ఆమె పేర్కొన్నారు.

విజయవాడలో ట్రాఫిక్ కేసులు

ప్రత్యేక పోలీసు విభాగం చర్యలు: జుల్మానాలు

విజయవాడ, జనవరి 4 : విజయవాడ పట్టణంలో రోడ్లమీద రాకపోకలకు అవరోధం కలిగించేవిధంగా మోటారు బండ్లను నిలబెట్టడం, మరమ్మతులు చేయడం వగైరా అభ్యంతరాలను నివారించడానికి డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహమూర్తిగారు ప్రత్యేకంగా ఒక ఎస్.ఐ. ని నియమించారు. వారిపేరు శ్రీ ఎం. ప్రభాకరశర్మ, ఎస్. ఐ. 6 టౌన్, (లా అండ్ ఆర్డర్) వారికి ప్రత్యేకంగా ఒక పోలీసు రిజర్వు సెక్షన్‌ను వ్యాసంలో ఏర్పాటు చేయాలంచారు. జనవరి 29 నుంచి వీరు తమ బాధ్యతలను విధ్యుక్తంచడం ప్రారంభించారు.

వీరు ఇంతవరకు మొత్తం సిటీ పోలీసు పట్టం, న్యూసెన్సు పట్టం, పీనల్ కోడ్ నిబంధనల ప్రకారం మొత్తం 150 కేసులు పట్టుకున్నారు. ఇవి లారీలకు, సిటీబస్సులకు, చిన్న కార్లకు సంబంధించినవిగా వున్నాయి.

ఈ కేసులకు సంబంధించిన వారిని సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేటు శ్రీ కోటేశ్వరరావు గారి ముందు హాజరు పరచగా, రు. 25 నుంచి రు. 50 ల వరకు నిందితులకు జుల్మానాలు విధించారు. జుల్మానాలు విధించబడిన వారిలో బస్సుల యజమానులు, డ్రయివర్లు, క్లీనర్లు, కండక్టర్లు, మెకానిక్సు మొదలైన యజమానులు కూడా వున్నారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందం

జపాన్ సంతకం

టోక్యో, ఫిబ్రవరి 4 : అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందంపై జపాన్ తాయారైనట్లు విదేశాంగ శాఖ మంత్రి శ్రీ కిచిహికో మికి [illegible] రాజ అధిక

పి. ఎస్. పి. మహాసభ ప్రారంభం

బరోడా, ఫిబ్రవరి 4 : ప్రజా సోషలిస్టు పార్టీ ఇదవ జాతీయ మహాసభ సన్నిక్కడ పార్టీ అధ్యక్షుడు శ్రీ శ్రీ ఎస్. జి. గోరే పతాకాన్ని ఆవిష్కరించడంతో ప్రారంభ మైంది. గుజరాత్ రాష్ట్రంలో తొలిసారిగా జరుగుతున్న పార్టీ జాతీయ మహాసభ నాలుగు రోజులపాటు వుంటుంది. మహాసభ స్థలికి మహాజనవాది నగర్ అని పేరు పెట్టారు. వేదిక వెనుక భాగాన్ని మహాత్మాగాంధి అచార్య వినోబాజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రాలతో అలంకరించారు.

వేదిక మీద పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. గోరే, ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమభాసిన్, త్రియుతులు నాథ్‌పాయ్, హెచ్. పి. కావల్, మధు లిమయే, సమర్‌గుహ్, హేమ్‌బారువా, మల్లా గోవిందరెడ్డి, శివ్వ, మహా గుజరాత్ ప్రదేశ్ పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్, హిందు మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ మహేష్ దేశాయ్‌లు ఆసీనులయ్యారు.

దేశానికి దారిచూపే జ్యోతి: పి. ఎస్. పి. కర్తవ్యంపై గోరే వివరణ

ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. గోరే నిన్న తమ పార్టీ కర్తవ్యాన్ని, సముద్రతీరంలో కొండ అగ్రభాగాన వెలుగుతూ నౌకలకు మార్గదర్శకత్వం వహించే జ్యోతితో పోల్చారు.

పార్టీ జాతీయ మహాసభలో శ్రీ గోరే అధ్యక్షోపన్యాసమిస్తూ, ముందున్న అవిశ్రాంత పరిస్థితులలో ప్రగతి శీలకమయిన ప్రజా స్వామ్యయుతమయిన జీవన విధానంకోసం పోరు బద్ధంగా, నిర్విరామంగా వాదించే శక్తుల పాత్రను పి. ఎస్. పి. నిర్వహించవలసి వున్నదన్నారు.

పి. ఎస్. పి. కృషి పెను తుఫానులో దీపం వెలిగించడంలా కొందరికి కన్పించవచ్చు. అలాంటి వారికి నేను ఒక సంగతి చెప్పతలచుకొన్నాను. పశ్చిమ తీరమంతటా కొన్ని శతాబ్దాల ప్రకారంలో వున్నాయి. అవేమిటంటే ఎవరికీ సంబంధంలేని చోట సముద్ర తీరంలో, కొండ అగ్రభాగాన అజ్ఞాత గ్రామీణుడొకడు ఒక చిన్న మంటి రంధ్రంలో వెల్గించిన జ్యోతి సముద్రంలో ప్రయాణం చేసే నౌకలు పెక్కింటినీ ఆ కొండను ఢీకొన కుండా కాపాడింది అని ఆయన అన్నారు.

- - - ౦ ! ౦ - - -

బాద్షా ఖాన్ ప్రయాణం వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 : ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ మొదట నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం ఫిబ్రవరి 5వ తేదీన భారత దేశంనుంచి ప్రయాణమై వెళ్ళవలసి వున్నది. అయితే ఈ ప్రయాణాన్ని ఇప్పుడు కొద్దిరోజులపాటు వాయిదా వేసినట్లు నిన్నఇక్కడ తెలియవచ్చింది.

దేశం కోసం ప్రాణాల్పించిన అమరవీరుల సంస్మరణోత్సవం సందర్భంగా జనవరి 30 వ తేదీన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రాజఘాట్‌లో మహాత్మాగాంధి సమాధివద్ద అంజలి ఘటించిన దృశ్యం. ఈ చిత్రంలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, త్రివిధ సైనిక దళాల అధిపతులు, తిదితర ప్రముఖులు కూడా ఉన్నారు

కొత్తకాంగ్రెస్‌తో 'అర్థవంతమైన' చర్చలకు పి.ఎస్.పి. సుముఖత

జాతీయ కార్యవర్గం తీర్మానం : ప్రజాస్వామ్య సోషలిస్టు శక్తులను పటిష్టం చేయడానికి నిర్ణయం

బరోడా, ఫిబ్రవరి 4 :

ప్రజాస్వామ్య సోషలిస్టు విధానాలను అమలుపరచడంలోను, శాసనాలు తేవడానికి సహకరించడంలోను కొత్త కాంగ్రెసుతో అర్థవంతమైన చర్చలు జరుపడానికి ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం సుముఖత వ్యక్తపరచింది.

గత నాలుగు రోజులుగా ఇక్కడ జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశం నిన్న ముగిసింది. ఈ సమావేశం నిన్న రాజకీయ తీర్మానాన్ని ఆమోదించింది.

కాంగ్రెసును గ్రుడ్డిగా వ్యతిరేకించే విధానానికి బలంపోయినదని దీనికి బదులుగా ప్రజాస్వామ్య సోషలిస్టు శక్తులను పటిష్టం చేయవలసిన అవసరం ఏర్పడినదని రాజకీయ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈతీర్మానం పార్టీ మహాసభకు నివేదించబడుతుంది.

కొత్త కాంగ్రెసు పార్టీ మితవాద కమ్యూనిస్టులతోను, ముస్లిం లీగు, అకాలీదళ్‌లతో అవగాహనకు రావడం ప్రమాదకరం కనబడుతున్నదని తెలిపారు.

ప్రజల కోర్కెలను పరిగణనలోకి తీసుకుని నూతన దృక్పథంలో నూతన సమాజ వ్యవస్థ నిర్మించడం అవసరమని అందుచేత కొత్త కాంగ్రెసుతో అర్థవంతమైన చర్చలు జరుపడానికి పి. ఎస్. పి. సుముఖంగా కలదని తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ తీర్మానంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"కేంద్రంలోగాని, రాష్ట్రాలలోగాని ఏ ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం పి. ఎస్. పి. కి లేదు. సోషలిస్టు కార్యక్రమాన్ని పెంపొందించడమే మా పార్టీ ప్రధానలక్ష్యం. శాసన సభలలోను, పెలుపల సోషలిస్టు కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి నిరంతరం కృషి చేస్తుంది. ఏ ప్రభుత్వమైనా ప్రజాస్వామ్య సోషలిస్టు విధానాలను వ్యతిరేకిస్తే, అప్రతిహతంగా పడిపోతే పి. ఎస్. పి. విచారించదు.

కొత్త కాంగ్రెసును గ్రుడ్డిగా వ్యతిరేకించడం పొరబాటు. అదే విధంగా తమ పార్టీ కొత్త కాంగ్రెసును గ్రుడ్డిగా బలపరచదు. ఉదాహరణకు తమిళనాడు ఉదంతం, సుఖాడియా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్రం సమర్థించడం, పశ్చిమ బెంగాల్‌లో పిండారీలవంటి మార్కిస్టులదాడుల పట్ల మవునం వహించడం, మధ్యప్రదేశ్ మంత్రి వర్గంలో భూస్వామ్య రాజకీయాలు, తెలంగాణా ప్రజల న్యాయమైన కోర్కెలను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం నిరాకరించడం - మొదలైన విషయాలలో మా పార్టీ కొత్త కాంగ్రెసును సమర్థించదు.

స్వేచ్ఛ, సెక్యులరిజం, సోషలిజం అనే మూడు సూత్రాలను ఆధారం చేసుకుని పి. ఎస్. పి. తన రాజకీయ వంతానుసరూపాలు దించుకుంటుంది.

కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘం విధానాలను పి. ఎస్. పి. వ్యతిరేకిస్తుంది. మితవాద కమ్యూనిస్టు పార్టీ జాతీయుత, ప్రజాస్వామ్య విధానాలకు అనుగుణంగా వ్యవహరించనందువల్ల ఆ పార్టీ విధానాలను కూడా పి. ఎస్. పి. వ్యతిరేకిస్తుంది.

నక్సలైటుల అరికట్టడంలో ప్రభుత్వానికి తోడ్పడండి

గిరిజనులకు మంత్రి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

బూర్గంపాడు తాలూకాలో పర్యటన

కొత్తగూడెం, ఫిబ్రవరి 4 : రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీజలగం వెంగళరావు, ఆటవిక మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు ఇటీవల మూడురోజులపాటు ఖమ్మం జిల్లా బూర్గంపాడు తాలూకాలో పర్యటించారు.

మంత్రి శ్రీ వెంగళరావు బూర్గంపాడు పంచాయతీ సమితి నూతన భవనాలకు ప్రారంభోత్సవం గావించారు. ఈ భవనాలకు రు. 46 వేలు ఖర్చయింది. తరువాత శ్రీ వెంగళరావు పినపాకలో ప్రాథమికఆరోగ్య కేంద్రమునకు శంకుస్థాపన చేశారు. రు. 35 వేలు ఈ ఆరోగ్య కేంద్రమునకు ఖర్చు కాగలదని అంచనా.

ఆటవిక మంత్రి శ్రీ సూర్యనారాయణ రాజు పాలపాకవాగు మీద నిర్మించు ఆనకట్టకు శంకుస్థాపన గావించారు. ఈ ఆనకట్టకు రు. ఒకలక్ష పదివేలు ఖర్చుకాగలదు.

ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం కిందలరావు, ఉపాధ్యక్షులు శ్రీ టి. వెంకటప్పయ్య, రాజ్యసభ సభ్యులు శ్రీ కొట పున్నయ్య, శాసన సభ్యులు శ్రీ పానుగంటి పిచ్చయ్య, కె. మరం రామయ్య మంత్రుల వెంట యున్నారు.

మంత్రులు కార్యచరించిన అనేక గ్రామాలలో ప్రజలు వారికి హృదయపూర్వక స్వాగత మిచ్చారు. శ్రీ వెంగళరావు దుగినేపల్లి, బయ్యారం, అశ్వాపురం, చింతిరియాల్, మణుగూరు మరియు సర్లిపాక గ్రామాల్లో పంచాయతీ ఫండ్‌లకు శంకుస్థాపన గావించారు.

బూర్గంపాడులో నిర్మాణం చేయబడిన బస్తీరంగ సభకు శ్రీ సాగి సూర్యనారాయణ రాజు అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ వెంగళరావు బూర్గంపాడులో జూనియర్ కళాశాల స్థాపనార్థం రు. 116 లు సమర్పించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు నివాసి శ్రీ జక్కం గోపయ్య అను నాతడు జూనియర్ కాలేజి నిర్మాణార్థం రు. 50 వేల విరాళ మిచ్చుటకు సమావేశంలో తమ సంసిద్ధతను తెలియజేశారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ కొండలరావు కళాశాల స్థాపన లేబరేటరికిగాను జిల్లా పరిషత్ నిధులనుండి 20 వేల రూపాయల విచ్చుటకుగాను వాగ్దానం చేశారు.

శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ముద్దతు నిచ్చి ప్రజలు తమ విశ్వాసాన్ని ప్రకటించవలసిందిగా కోరారు. నక్సలైట్ల దురాగతాల నరికట్టుటకు ప్రభుత్వానికి సహకరించవలసిందిగా మంత్రి గిరిజన ప్రజలను కోరారు.

అంతకు ముందు శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజుగారు బూర్గంపాడులో నిర్మింపతలపెట్టిన బాలికల గిరిజన హాస్టలుకు శంకుస్థాపన గావించారు. ఈ హాస్టలుకు రు. 25 వేలు ఖర్చు అగును.

మంత్రి శ్రీ వెంగళరావు కొత్తగూడెం సమితి యందలి పారిశ్రామిక పట్టణం, పాల్వంచలో ఒకలక్ష రూపాయల వ్యయంతో నిర్మింపబడుతున్న బాలుర గిరిజన వసతి గృహానికి శంకుస్థాపన గావించారు. తెలంగాణా అభివృద్ధి నిధులనుండి ఈ వసతి గృహం నిర్మింపబడుతుంది. ఇందులో పందమంది బాలురకు వసతి సౌకర్యం ఉంటుంది.

దరోగా ప్రసాద్ రాయ్‌కి మద్దతు

పి. ఎస్. పి. నిర్ణయంపై పాట్నాలో హర్షం

పాట్నా, ఫిబ్రవరి 4 : రాష్ట్రంలో మిశ్రమమంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడంలో కొత్తకాంగ్రెస్ శాసనసభ్యపక్షం నాయకుడు శ్రీదరోగా ప్రసాద్‌రాయ్‌ని బలపరచాలంటూ, పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం తీసుకున్న నిర్ణయంవల్ల కొత్తకాంగ్రెస్, జార్ఖండ్, పాలజార్ఖండ్, బి. కె. డి., పి. ఎస్. పి. శాసన సభ్యుల నిన్న సాయంకాల సమావేశాన్ని హర్షం ప్రకటించారు.

రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సాధ్యపడగలదన్న విశ్వాసాన్ని శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ ఈ సమావేశంలో వ్యక్తం చేశారు.

గ్వాలియర్, ఫిబ్రవరి 4 : గ్వాలియర్ జిల్లాలో నియామకాలు మొదలైన లక్షమంది నిరుద్యోగులను కూలీలుగా పనిచేయడానికి తమను నియామకాలు చేయవలసిందిగా అధికారులు, సాధారణ పరిపాలనాశాఖ, కళాశాల అధ్యాపకుల సంఘం ప్రతినిధులు కలుసుకున్న సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు.

ముఖ్యమంత్రిని, విద్యామంత్రిని కలుసుకున్న ఈ ప్రతినిధివర్గంలో, ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీ జలగంబర్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. కేశవరెడ్డి, ఆంధ్ర కళాశాల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. తి. నారాయణరావు, ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ శ్రీధరప్పా, శ్రీ దామోదర్, ఉపాధ్యక్షులు శ్రీ జి. సోమప్పగారు, కార్యదర్శులు శ్రీ చిన్నం కేశవరెడ్డి, నారాయణ్, శ్రీ చంద్ర కార్యనిర్వాహకార్యదర్శి పాల్గొన్నారు.

లక్నోలో ప్రధాని సభలో విద్యార్థుల కొట్లాట

లక్నో, ఫిబ్రవరి 4 : లక్నో విశ్వవిద్యాలయం ఆవరణలో నిన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగించిన ఒక సభలో పోటీ వర్గాలకు చెందిన విద్యార్థులు కొట్టుకున్నారు.

కొద్దిమందికి గాయాలు తగిలాయి. శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగాన్ని ప్రారంభించగానే ఒకవర్గం విద్యార్థులు వల్లచేత రుమాళ్లు ఊపుతూ ఇందిరా వెనుకకు పో అని నినాదాలు చేశారు.

పోలీసులు మరోవర్గం విద్యార్థుల పక్షాంతో సర్దబోయారు. దానితో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. సభ జరుగుతున్నంత సేపూ నినాదాలు సాగాయి.

యువతరంలో నవ్యదృక్పథం

దేశాభివృద్ధికి అవసరమని ప్రధాని ఉద్బోధ

లక్నో, ఫిబ్రవరి 4 :

యువకులు, విద్యార్థులు నూతనదృక్పథంతో ఆలోచించి, దేశ ప్రగతికై ప్రజలకు అవసరమైన నాయకత్వాన్ని సమకూర్చాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధించారు.

నిన్న పాయంత్రం ఇక్కడ జరిగిన రాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రస్తుతం కొనసాగుతున్న విద్యావిధానం సరిగా లేదని, కాని ప్రజల సహకారం వున్నప్పుడే దీన్ని మార్చగలమని, ఇందునిమిత్తం నూతన దృక్పథం, నూతన నాయకత్వం అవసరమని ఆమె చెప్పారు.

శ్రీమతిగాంధి తమ ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు :

సోషలిస్టు మార్గంలో ఎన్ని సమస్యలు, చిక్కులు ఎదురవుతున్నాయి. అయితే ప్రజలు ఈ చిక్కులను అధిగమించి పేదరికాన్ని, నిరుద్యోగాన్ని రూపుమాపడానికి తీవ్రంగా కృషి చేయాలి. ఈ పని ఒక రోజులో సాధ్యమయ్యేది కాదని గుర్తించాలి అన్నారు.

అంతకుముందు లక్నో విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలలో ఇటీవల జనించిన నూతన ఉత్తేజాన్ని సుస్థిరం చేసుకునేందుకు విద్యార్థులు కృషి చేయాలని, సమాజాన్ని అభివృద్ధి చేయడంలో ఇతర దేశాలలోని పద్ధతులను అనుకరించడానికి బదులు స్వయంగా ఆలోచించి విధానాలరూపొందించుకోవాలని అని చెప్పారు.

దేశం పురోగమించాలంటే పేదలలో ఆశ, దృఢత్వం మొలక తప్పదు. ఎవరి కళ్ళ మీద వారు నిలబడటం నేర్చుకోవాలి. ప్రస్తుత నాయకుల స్థానంలోకి రావడానికి సంసిద్ధులు కావాలి. యువకులు, విద్యార్థులు దృఢమైన అభిప్రాయాలను కలిగివుండాలి.

రైతులు, కార్మికులు తమకు పెట్టుబడిదారి వర్గంలోని కొత్తతరంవారు నూతన దృక్పథం అలవరచుకుంటున్నారు. వీరందరికీ విద్యార్థులు కొత్తమార్గం చూపి వారు కల్పం వహించాలి.

పనితీరులో సాధించిన అభివృద్ధిని బహుమానాలగాని లేక మరేదేనితోగాని పోల్చవలసిన అవసరం లేదు. గత 22 సంవత్సరాలలోను మనదేశం సాధించినంత అభివృద్ధి ఏ కాలంలోను ఏ దేశం కూడా సాధించి వుండలేదు. ప్రజలు కేవలం ప్రభుత్వ సహాయంపైనే ఆధారపడకుండా స్వీయసహాయాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి కలిగించుకోవడం నేర్చుకోవాలి. కొత్త పరిశ్రమలను స్థాపించడం, స్వయపాయరంగాన్ని అభివృద్ధి చేయడంద్వారా ఉద్యోగావకాశాలను పెంచాలి.

ఆర్థిక విధానం మారినంత మాత్రాన ఆశించిన లక్ష్యాలు నెరవేరవు. సమాజ జీవితంలోను, ఆలోచనలలోను మార్పు రావడం ముఖ్యం. ప్రస్తుతం మనసమాజం మారడానికి సిద్ధంగా వున్నట్లు కనిపించడంలేదు. మార్పును ఎందుకో వ్యతిరేకిస్తున్నారు. సోషలిస్టు విధానాలు చెప్తున్నవారే పెట్టుబడిదారులతో చేతులు కలుపుతున్నారు. నవ శకానికి చెందిన సమర్థులు విద్యార్థులు, యువకులు కొత్తసిద్ధాంతాన్ని, కొత్త మార్గాన్ని రక్షించవలసి వుంది.

కాలేజీ టీచర్ల కరవుభత్యం సమస్య

త్వరలో రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం, ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘాలకు చెందిన ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని, విద్యామంత్రి శ్రీ పి. సి. సర్దేశ్‌పాండేను కలుసుకొని, కళాశాల అధ్యాపకుల అర్హత సమస్యలను గురించి చర్చించి వేతనాన్ని మంత్రివర్గ సమావేశంలో కరువుభత్యంపై ఒక నిర్ణయం జరిగేలా, ముఖ్యమంత్రి, విద్యామంత్రి ప్రతినిధివర్గానికి హామీ యిచ్చారు.

1967 జనవరి 1 వ తేదీనుంచి మంజూరైన అదనపు కరవుభత్యాన్ని కళాశాల అధ్యాపకులందరికీ చెల్లించవలసిందిగా తమ వైఖరిని, ప్రతినిధివర్గం ప్రకటించింది.

విద్యాశాఖ కార్యదర్శి ఆ తర్వాత ప్రతినిధి వర్గంతో మాట్లాడుతూ, తాత్కాలికప్రాతిపదికపై కొన్ని క్రమబద్ధీకరణ, [illegible] యు. జి. సి. స్కేలు [illegible] కలుపుకొని, కరవుభత్యం [illegible] ప్రస్తుత సమస్యను గురించి చర్చిస్తామని చేతనాన్ని మంత్రివర్గ సమావేశంలో కరవుభత్యంపై ఒక నిర్ణయం జరిగేలా, ముఖ్యమంత్రి, విద్యామంత్రి ప్రతినిధివర్గానికి హామీ యిచ్చారు.

కొత్త కార్మికులకు హెచ్చు వేతనాలు

పశాఖలోని వారికి కనీసవేతనంగా రు 187 లభ్యం; ఢిల్లీలో ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 :

నిన్న ఇక్కడ జరిగిన త్రైపాక్షిక సమావేశంలో కుదిరిన ఒప్పందం ప్రకారం దేశంలోని రెండు లక్షల మంది రేవు కార్మికులకు వేతనాలు 30 రూపాయల నుంచి 70 రూపాయల వరకు పెరుగుతాయి

రేవు కార్మికుల వేతన నిర్ణాయక సంఘం చేసిన ముఖ్యమయిన సిఫారసులను, ఏకగ్రీవ సిఫారసులను అన్నింటిని ఈ ఒప్పందంద్వారా ఒప్పుకొన్నారు. ఒప్పందం ఆయిదేండ్లపాటు అమలులో వుంటుంది.

త్రైపాక్షిక సమావేశానికి కార్మికశాఖా మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ అధ్యక్షత వహించారు. రేవు కార్మికులకు సంబంధించిన మూడు సమాఖ్యల ప్రతినిధులు, కేంద్ర నౌకాయాణ్య శాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్య పాల్గొన్నారు.

తమ సిఫారసులు 1969 అక్టోబర్ 1 నుంచి అమలు జరపవలసిన వేతన సంఘం సిఫారసు చేసింది. అయితే 1969 జనవరి 1 నుంచే అమలుపరచాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఒప్పందం ప్రకారం బొంబాయి, మద్రాసు, కలకత్తాలలోని నిపుణులుకాని పనివారికి కనీస వేతనం రూ. 202 లభిస్తుంది. మార్మగోవలోని వారికి 190 రూపాయలు, కొచిన్, విశాఖపట్నంలోని వారికి 187 రూపాయలు, కాండ్లా, పరదీప్‌లలోని వారికి 172 రూపాయలు లభిస్తాయి.

ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

Grams: 'APSIDCORP' Telephone: 35311 PABX (4 Lines)

సైకిలు విడిభాగములు, ఉపకరణములు కొనుగోలు చేయుటకు శక్తిగల పార్టీలనుంచి ఆఫర్లు కోరబడుచున్నవి. స్టాకును అన్ని పనిరోజులలోను విడియవాడ, ఇండస్ట్రియల్ ఎస్టేటులోని మా జనరల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపులో తనిఖీ చేసుకొనవచ్చును. ఆఫర్లను 20 ఫిబ్రవరి 1970 లోగా మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్., బి-1-174, ఫతేమైదాన్ రోడ్ హైదరాబాద్-4 వారికి పంపవలెను.

మేనేజింగ్ డైరెక్టర్.

చూడండి, మీకే తెలుస్తుంది...

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్!

వరిశమంను చూడండి. బట్టలను ఆరక పొరి ఉరిమంచవుతుకు కొంచెము టినోపాల్ వేయండి. అప్పుడు చూడండి. బట్టలు ఎంత తెల్లగా, కళ్ళ మిరుమిట్లుగొలిపేలా తళ్ళాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ తొళ్ళాలు, పీరలు, దుప్పట్లు, తువ్వాళ్ల మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!

దానికయే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు బల్క్‌కి వచ్చిపోయే పొట్లము—మీకు ప్యాకింగులలో లభిస్తోంది.

® టినోపాల్ కె.ఆర్. గిగి ఎస్.ఎ. బాసెల్ స్విట్జర్లాండ్‌వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

సమ్మద్ గైగి లిమిటెడ్, పి.ఒ. బాక్స్ 11050, బొంబాయి 20 బి.ఆర్.

Shilpi SGT-1A/69 Tel

మయూర్ డీజిల్ పంపు సెట్

నిరాటంకంగా పనిచేస్తుంది, దీనిని అమర్చుకొని నిశ్చింతగా వుండండి.

మయూర్ పంపు సెట్ యొక్క విశిష్ట లక్షణములు :-

• దృఢమైన నిర్మాణం • ట్రాలి మీద సులభంగా ఎచటకైనా కొనిపోబడగలదు. • బ్యాంకు యొక్క సహాయం వల్ల లభించగలదు • విక్రయ అనంతర సేవా వ్యవస్థా, గ్రీవ్స్ కాటన్ కంపెనీ ద్వారా జరుపబడును.



తయారీదారు :
మహారాష్ట్ర సహకారీ ఇంజినీరింగ్ సొసైటీ లిమిటెడ్, కొల్హాపూర్
విక్రేతలు మరియు సేవ (సర్వీస్)
గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ, లి
అహమదాబాద్ • అసన్‌సోల్ • బెంగుళూర్ • భోపాల్ • భువనేశ్వర్ • బొంబాయి • కలకత్తా • కోయంబత్తూర్ • గౌహతి • గోవా • హైదరాబాద్ • జయపూర్ • కాన్పూర్ • న్యూ ఢిల్లీ • పాట్నా.

GREAVES

సుఖ సంతుష్ట రైతుల 10 బిహ్నము-మయూర్ పంపు సెట్

AAA/GM-62rL

హైదరాబాద్ ఆటో ప్రదేశం-శ్రీ భక్తి మార్కెట్ మార్, గాంధి బజార్ అసంబ్లీ హాల్-1 ● అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ కం., [illegible] ● [illegible] ఇంజినీరింగ్ కం., [illegible] రోడ్, సికింద్రాబాద్ ● రాయల్ ఇంజినీరింగ్ హౌస్, 15-6-18 అప్పర్ గంజ్, హైదరాబాద్ ● [illegible] కార్పొరేట్ ఆఫీసు-హైదరాబాద్ ● విజయ ఇరన్ హార్డ్, ఆదోని ● పద్మసాలిక ఇంజినీరింగ్ కం., [illegible]

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. పుష్య బ : చతుర్దశి!
1970 సం. ఫిబ్రవరి 5 గురువారం
గురు : చతుర్దశి: సా. 4.30, ఉత్తరాషాఢ: సా. 3.15, వర్జ్యం: సా. 6.45 మొదలు 8.09 వరకు.

1970 సం. ఫిబ్రవరి 6 శుక్రవారం
శుక్ర: అమావాస్య : సా. 12.43, శ్రవణం: సా.12.13. వర్జ్యం: సా. 3.44 మొదలు 5.08 వరకు.

ఆంధ్రపత్రిక

ఉరులేయిని యొరవించిన
నరవర యుత్రియము తన మనంబువలెగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ సౌమ్యనామ సం. పుష్య బ. చతుర్దశి
గురువారం

పి. ఎస్. పి. పద్ధతి

- - ౦ః౦ - -

ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. గోరేగారి ప్రసంగంలో నేమి, లేక ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం వారు చేశ రాజకీయ పరిస్థితిపై చేసిన తీర్మానంలో నేమి ఉన్న విషయాలను చూచి, ప్రజా సోషలిస్టుపార్టీ ఇప్పుడు దేశంలో అనుసరించబోయే పద్ధతి ఏమో అర్థం చేసుకోవలసి ఉంటుంది. ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడైన శ్రీ ఎస్. జి. గోరేగారు కొత్త కాంగ్రెసును నిర్మించబంధంగా తమ పార్టీ బలపరచే పద్ధతి ఉందన్నారు. కాంగ్రెసు కొత్త కాంగ్రెసు మొదలైన పార్టీల పద్ధతులను స్థితిగతులను కూడా వివరించారు. కొత్త కాంగ్రెసు ఏర్పడినా పార్టీలోని వారికి కాంగ్రెసులో ఉన్న వారికి పెద్ద చెప్పుకోతగిన తేడా ఏమీ లేదని, శ్రీమతి గాంధి కార్యకర్తలను సృష్టించుకోలేక పోయారని మొదలైన అర్థం వచ్చేమాటలతో ఆయన ప్రసంగం సాగింది. వారి పార్టీ కార్యవర్గం కొత్త కాంగ్రెసుతో "అర్థవంతమైన సంభాషణలకు" దిగడానికి అనుకూల్యాన్ని ప్రకటించింది. ప్రజా స్వామ్య వాద విధానాలకు సంబంధించిన శాసనాలు చేసే సందర్భంలోను, దానిని అమలు పరచే సందర్భంలోను కొత్త కాంగ్రెసుతో ఈ "అర్థవంతమైన మంతనాలు జరపగలరని వారి ఆ తీర్మానంలో ఉన్న మాటలను బట్టి అర్థం చేసుకోవలసి వస్తున్నది అంతేగాక బీహార్‌లో శ్రీ దరోగా ప్రసాద్ రాయ్‌కి మద్దతు ఇవ్వడానికి గాను పెట్టిన షరతును బట్టి చూచి, దాన్ని కొంచెం అఖిల భారత స్థాయికి విస్తరించినట్లయితే ప్రజాసోషలిస్టు పార్టీ వారు తమ పార్టీ విధానాలతో ఆ కాంగ్రెసు విధానాలు ఛేదించుంతవరకు ఆ కాంగ్రెసును సమర్థించ వచ్చునని అర్థం చేసుకోవలసి వస్తున్నది.

పి ఎస్ పి అధ్యక్షుని ప్రసంగంలో చెప్పబడిన విషయాలే ఈ తీర్మానంలో కూడా ప్రతిధ్వనించాయి అనుకున్నా, ప్రజాస్వామ్య సోషలిజం అన్నదాని దగ్గర వీరి పద్ధతికి, కొత్త కాంగ్రెసు పద్ధతికి తేడా ఉన్నదని అర్థం చేసుకోక తప్పడం లేదు. అందువల్ల ఇప్పుడు పి. ఎస్. పి. వారి తీర్మానం యొక్క అర్థం ఏమై ఉంటుందా అని ఆలోచిస్తే, కొత్త కాంగ్రెసు వారు వీరి విధానాలను ఆమోదించినంత మేరకు వారితో వీరు సహకరిస్తారని, భేదించిన చోట సహకరించరని అయి ఉంటుందని తేలుతున్నది.

ఇక కాంగ్రెసు సిద్ధాంతాలు, పద్ధతులు ఎలా ఉన్నాయంటే అవి కూడా తాము చెబుతున్న ప్రధాన విధానాలకు సన్నిహితంగానే ఉన్నాయని వీరు అంగీకరిస్తూనే ఉన్నారు. కాంగ్రెసు-జనసంఘం, స్వతంత్ర పార్టీల దిక్కుకు వాలుతున్నదని, ఆ పద్ధతి ఈ లక్ష్యాల సాధనకు తోడ్పడదని పేర్కొనడం జరుగుతున్నది. అయితే కొత్త కాంగ్రెసు కమ్యూనిస్టుల మీద, అకాలీలమీద, ముస్లింలీగ్ మొదలైన పార్టీలమీద ఆధారపడటం కూడా పి.ఎస్.పి. వారు గమనించారు గాని, ఇప్పటి జనఉత్సాహం, అధునాతన సమాజ పద్ధతి సత్వర నిర్మాణము, సడివడికి, పద్ధతి మొదలైనవన్నీ దృష్టిలోకి తీసుకొని కొత్త కాంగ్రెసుతో సహకరిందడమే మంచిదని నిర్ణయించుకుంటున్నామంటున్నారు.

ఈ మాటల గారడీ ఎట్లా ఉన్నా, ఇప్పటి ఒకచోట వీరు కాంగ్రెసు ఎవరి దిక్కుకు వంగుతున్నదో వారిని గురించి పట్టించుకోని. రెండోచోట కొత్త కాంగ్రెసు విషయం వచ్చినప్పుడు ఆ పార్టీ వంగుతున్న దిక్కును గురించి ఏరిగా పట్టించుకోనక పోవడంతో, ఈ పార్టీ తమ పద్ధతిని సమర్థించుకొనడానికి గాను చేస్తున్న వాదం అంతా ఉత్తర దక్షిణాలుగా మారిపోతున్నది. ఎస్. ఎస్. పి. వారు కాంగ్రెసుతో పొత్తులకు దిగడంవల్ల వీరు కొత్త కాంగ్రెసుతో ఈ "అర్థవంతమైన సంభాషణల" పద్ధతిని పెంపొందించుకుంటున్నారా అని ఎవరైనా ప్రశ్నించగల పరిస్థితి కూడా ఇక్కడ లేకపోలేదు.

పోతే ఇప్పుడు ఈ ప్రకటించిన రాజకీయ తీర్మానం ముసాయిదాలో నేమి, లేక శ్రీ గోరే గారి ఉపన్యాసంలో చెప్పబడిన విషయాలవల్ల నేమి ప్రజా స్వామ్య సోషలిజం ఎంత ముందుకు పోతుందో తెలియదు. ఎందుచేనంటే అంతా ప్రజాస్వామ్య సోషలిజం అనే వారే కాని, అందులో ఇన్ని తెగలు, విభాగాలు ఎట్లా వచ్చాయో, అ సోషలిజం అర్థం ఏమిటో ఎవరు చెప్పిన దాని వలనగాని అర్థం కావడం లేదు. సోషలిస్టు శక్తుల సమీకరణ అనగానే ఈ వైరుధ్య వైభేద్యాలన్నీ కనిపిస్తాయి. అయితే దేశంలో ఉన్న పరిస్థితిని బట్టి చూస్తే, ముందు దేశంలోని ప్రజాస్వామ్య శక్తులను కూడగట్టుకొని తిద్విరుద్ధ శక్తులకు సమాధానం చెప్పవలసిన అవసరం కనిపిస్తూ ఉన్నది. అటువంటి పరిస్థితిలో ఈ పార్టీ సోషలిస్టు శక్తుల సమీకరణ కృషితో సరిపెట్టుకుంటుందా లేక ప్రజాస్వామ్య శక్తులు అన్నింటి సమీకరణానికి కూడా కృషి చేస్తుందా తెలియకుండా ఉంది.

హాల్లీ, ఫిబ్రవరి 4 : ఇక్కడ దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులలో ఒక వర్గం వారు ప్రారంభించిన రిలే నిరాహార దీక్ష నిన్న రెండవ రోజు కూడా కొనసాగింది.

హాల్లీ - గుంతకల్లు - గ్రోదావరం సెక్షనును దక్షిణ మధ్య రైల్వే తీసుకోవాలనీ, ఆర్ - పోకు ప్రమోషన్లు, బదిలీవిధి పద్ధతులు నిరవించాలనీ వీరు కోరుతున్నవాటిలో ముఖ్యమైన కోర్కెలు.

రైల్వే అధికారులు గుర్తించిన రెండు రాష్ట్ర యూనియనుల వారు యీ నిరాహార దీక్షలో పాల్గొనటంలేదు.

"జాగ్రత్తగా పథకాన్ని నిర్ణయించుకోండి"

శాసన సభ్యులకు ప్రధాని విజ్ఞప్తి

లక్నో, ఫిబ్రవరి 4 : నేడు దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నదని జాగ్రత్తగా ఆలోచించి, తమ పథకాన్ని నిర్ణయించుకోవలసినదిగా శాసన సభ్యులకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సలహా ఇచ్చారు.

ప్రధాని నిన్న ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ శాసన సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ, శాసన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివాదాలను, పట్టుదలను విడనాడితే, దేశానికి లాభప్రదమౌతుందని లేదన్నారు.

దేశంలోని పరిస్థితిని ప్రస్తావించి, అది అందరికీ సవాల్ అని, దీనిని ధైర్య స్థైర్యాలతో ఎదుర్కొనాలని అన్నారు.

కొన్ని నిర్ణయాలను రూపొందించిన పాత విధానాలను విశ్వాసంతో మనం అమలు పరుస్తున్నందున మనమే పాత కాంగ్రెస్ అనీ, అదే సమయంలో ప్రజాధికం లక్షిస్తాలను ప్రతిబింబించే విధంగా మన కార్యక్రమాలను, విధానాలను మలుచుకున్నందున మనమే కొత్త పార్టీయని కూడా ప్రధాని చెప్పారు.

ప్రస్తుత పరిణామాలను అధికారం కోసం పెనుగులాటగా భావించరాదని శాసన సభ్యులను ప్రధాని హెచ్చరించారు. ప్రస్తుత పోరాటంపైనే భవిష్యత్తు ఆధారపడి ఉన్నదన్నారు. దేశ భవిష్యత్తు సోషలిజంపైనే ఆధారపడి ఉన్నదన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో తమ పర్యటనలను ప్రస్తావించి, తమ ప్రభుత్వం విధానాలకు ప్రజలలో మంచి మద్దతు ఉన్నదన్నారు.

బెంగుళూరు ఎ. ఐ. సి. సి. తర్వాత పార్టీలో కలిగిన పరిణామాలను ప్రస్తావించి, తాము తమ సహచరులు ఎప్పుడూ సోషలిజం వైపునే ఉన్నామన్నారు. ఇది పార్టీ పాత నిర్ణయమే కాని అప్పుడప్పుడు పునరుద్ఘాటించడం జరిగిందనీ, కాని దానికి వోటు చేసిన వారిలో కొంతరు ఆ మరువాడే దానిని దుయ్యబట్టడం ప్రారంభించడంతో దానిని అమలు చేయడం జరగలేదనీ శ్రీమతి గాంధి అన్నారు.

ఆదర్శహితమైన పదంతులకు మోసపోవద్దని శాసన సభ్యులను ప్రధాని కోరుతూ ప్రజల భూములను, ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసికోవాలన్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదన్నారు. శాసనాలను, రాజ్యాంగాన్ని మార్చడానికి ఏమైనా జరిగితే, దేశంలో సాంఘిక న్యాయం, శాంతి చెకూర్చడానికి అది జరగగలదన్నారు.

బెంగాల్, రాజస్థాన్, ఎం.పి.లలో ప్రధానిపర్యటన

న్యూఢిల్లీ: ఉత్తర ప్రదేశ్‌లో వారంరోజులపాటు పర్యటించిన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఢిల్లీకి తిరిగి వచ్చారు.

ఆమె రేపు ఉదయం కలకత్తాకు వెళ్లి, అక్కడ ఇంజనీర్ల సంస్థ వజ్రోత్సవాలను ప్రారంభిస్తారు. 6 వ తేదీన రాధానగర్ విష్ణుపూర్ వెడతారు. 7 వ తేదీన విశ్వభారతిలో స్నాతకోపన్యాసం యిచ్చి, ఆరోజునే ఢిల్లీకి తిరిగి వస్తారు.

ప్రధాని 9 వ తేదీన రాజస్థాన్‌లోని కోటా వెళ్లి, డి. పి. ఎం. ఎరువుల కర్మాగారాన్ని ప్రారంభించి, ఇండోర్ వెడతారు.

మరునటి రోజు దేవాస్, అచటినుండి ఉజ్జయిని వెడతారు. విక్రమ్ విశ్వ విద్యాలయంలో స్నాతకోపన్యాసం ఇచ్చి, బహిరంగ సభలో మాట్లాడిన అనంతరం ఆ రాత్రికి తిరిగి ఢిల్లీ చేరతారు.

---:o:---

సర్కార్ టెన్నిస్ పోటీలు

కాకినాడ, ఫిబ్రవరి 4 : ఇక్కడ జరుగుతున్న సర్కార్ టెన్నిస్ పోటీల సందర్భంగా నిన్న పాయింట్లు, సెట్ ఉదయం జరిగిన పోటీల ఫలితాలు ఇవి —

పురుషుల సింగిల్స్‌లో ఎ. ఎస్. ఎస్. మూర్తి (నర్సాపూర్) ఎం.ఎస్. ప్రకాశ్ (పెద్దాపురం)ను 6—2, 6—1 స్కోరుతోను, జె. వీరభద్రరావు (ఏలూరు) ఎ.వి. శంకరరావు (అనపర్తి)ను 6—3, 6—0 స్కోరుతోను, కె. సుధాకర్ (హైదరాబాద్) ఆర్.వి రామారావు(ఏలూరు) 6—4, 5—7, 6—2 స్కోరుతోను, పానాల కిహి (విజయనగరం) బి. వి. పటేల్ (కాకినాడ)ను 6—1, 6—0 స్కోరుతోను డి. జె. భాస్కర్ (ఏలూరు) బాబు (విజయనగరం)ను 6—3, 6—2 స్కోరుతోను, సి. బి. ఎ. ఎర్రప్రసాద్ (విజయవాడ) జి.నాగరాజ (హైదరాబాద్)ను 6—3, 6—1, స్కోరుతోను, పి. జి. భాస్కర్ (ఏలూరు)ఎస్. పి. మనోహరరావు (వైజాగ్)ను 6—0, 6—3 స్కోరుతోను, ఇసాకదాస్ (కొలార్) డాక్టర్ ఎస్. వి. వి. ఎస్. సూర్యనారాయణమూర్తి (వైజాగ్)ను 6—3, 6—2 స్కోరుతోను, కె. సుతేష్ (హైదరాబాద్) జె.వీరభద్రరావు (ఏలూరు)ను 4—6, 6—3, 7—5 స్కోరుతోను, రాబర్ట్ దత్తా (వైజాగ్)పి. ఎస్. ఎస్. మూర్తి (నరసాపూర్‌ను) 4—6, 6—0, 6—1 స్కోరుతోను, పి. ఎస్. శ్రీకిషన్ (హైదరాబాద్) జె. భయంకర్ (వైజాగ్)ను 6—2, 7—5 స్కోరుతోను వోడించారు.

పురుషుల డబుల్స్‌లో పి. హెచ్.పి.రాజు ఎ. రామచంద్రరావు (సామర్లకోట)ను మజహార్, సుధాకర్‌రెడ్డి (కాకినాడ)లను 6—3, 6—0 స్కోరుతోను, పి. హెచ్. కామేశ్వరరావు, ఎం. ఎస్. ప్రకాశ్ (పెద్దాపురం) నరసయ్య ఆనిపేయ్య (కాకినాడ)లను 6—4, 6—2 స్కోరుతోను వోడించారు. (స్వ.వి)

వ్యాఖ్యలు : విమర్శలు

విదేశాలకు వలస సమస్య

విదేశాలకు వలస వెళ్ళిన భారతీయుల విషయంలో మన వైఖరిని పునఃపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అనిపిస్తున్నది. ఇప్పటికే పరిస్థితులవల్ల దోరణులు మారాయి. కొద్ది సంవత్సరాల క్రితం కూడా మనం సాంకేతిక శాస్త్రజ్ఞుడు కాని సైంటిస్టుకాని, వైద్యుడు, నర్సుకాని లేదా చికిత్సకు హ్యూమానిటీస్ చదివినవారుకాని విదేశాలకు వెళ్ళిపోవడానికి నిర్ణయించుకుంటే విచారించేవాళ్ళం. వారు విదేశాలలో నిజంగా సుఖపడగలరా అని మనలో చాలామందిమి అనుమానించాం. కొన్నాళ్ళు వేచి చూస్తే అదే తెలుస్తుందని సరిపెట్టుకున్నాం.

'సుఖం' అనేమాట పూర్తి అర్థంలో చెప్పుకోవాలంటే విదేశాలకు వెళ్ళినవారిలో చాలామంది సుఖపడటం లేదన్నది స్పష్టమే. అనేక దేశాలలో వారిని ద్వితీయశ్రేణి పౌరులుగా చూస్తారు. పైకి వివక్షతలేని చోట కూడా వారిపట్ల చూపే ప్రవర్తనలో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. అంటే ఆ దేశాలలో వారికి ఉపయోగకరమైన పని, ప్రతిపదిక జీవిత ప్రమాణం అయినా ఉంటాయి. ముఖ్యంగా అవకాశం యిచ్చినట్లయితే స్వదేశానికి తిరిగి రావాలని అభిలషించేవారు మధ్య వయస్కులు, ఆ పైబడిన వారిలో చాలా మంది విదేశాలలో ఉన్నారు. కాని అవకాశమే లేదు. చివరకు వృద్ధ మండి నిరమించాలనుకునే వారికి కాని పుత్రులే స్వదేశానికి మారుకోవాలనుకునే వారికి కాని తిరిగి రావడానికి పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా లేవు.

ఇటీవల నేను ఈ విషయాన్ని ఒక వైద్యురాలితో ప్రస్తావించాను. ఆమె, ఆమె భర్త ఇద్దరూ కెనడాలో వైద్యులుగా ఉన్నారు. ఇప్పుడు వారికి కెనడా పౌరసత్వం లేకగానే ఎన్నాళ్ళు కాని వారు ఇంకా కెనడా పౌరసత్వాన్ని తీసుకోలేదు. అక్కడే ఉండిపోదలచుకుంటున్న దీ, లేనిదీ వారికే ఇంకా స్పష్టంగా తెలియదు. డబ్బు పుష్కలంగా నిల్వచేసి ఉంటే వారు భారత్‌కు తిరిగొచ్చి ఏ పట్టణంలోనైనా ప్రయివేటు వర్కింగు హోం పెట్టుకోవచ్చునని నేను ఆమెకు సూచించాను. భారత్‌ను సందర్శించిన ప్రస్తుత సందర్భంలో తమ, తమభర్త భారత మన స్వరూపాన్ని పరిశీలిస్తూ వస్తామని, తాము దాచుకున్న డబ్బును కెనడా నుండి ఇక్కడకు బదిలీ చేయించుకుంటే మనలకు పెద్ద మొత్తం కట్టాలి ఉంటుందని తెలుసుకున్నామని ఆమె చెప్పింది. భారత్‌లో సాధారణ పని రేట్లు ఏవిధంగా ఉనాయంటే తాము ఉన్నదున్నట్లు ప్రకటిస్తే తామిద్దరం కలిసి సంపాదించుకున్న డబ్బులో చీమంత మిగలదని కూడా ఆమె తెలుసుకున్నది.

ఈమెకైతే మార్గాంతరం ఉన్నది. భారత పౌరసత్వాని ఉంచుకోవచ్చును లేదా కెనడియన్‌గా మారిపోవచ్చును. కావాలంటే కెనడాలోనే ఉండికోవచ్చును లేదా స్వదేశానికి తిరిగి రావచ్చును. మొత్తం మీద వైద్యులకు ఇతరులకన్నా ఎక్కువగా మార్గాలే ఉనాయి. కాని ఇతరుల మాటేమిటి? విదేశాలలో అవకాశం దొరికినట్లయితే మనం ఇప్పుడు వారిని వెళ్ళవద్దని అనగలమా? అటువంటి సలహా యిస్తే అది సబబుగా ఉంటుందా? రాబోవు సంవత్సరాలలో భారత్‌లో అవకాశాలు వెదుక్కునే వారి సంఖ్య కన్నా అవకాశాలు చాలా తక్కువగా ఉండే పరిస్థితి కొనసాగుతుంది.

నేను అసాధారణమైన తెలివితేటలుకల వారిని గురించి ఆలోచించడం లేదు. వారిని విదేశాలు ఆహ్వానించి, ఆదరిస్తాయి. మామూలు ఇంజనీర్లు, టెక్నాలజిస్టులు, జనర్సులు ఎంతో మంది ఉనారు. వారి విషయమే నేను ఆలోచిస్తున్నాను. చతుర్థ ప్రణాళికాంతానికి మనదేశంలో రెండుకోట్ల జెబ్బై లక్షల మంది నిరుద్యోగులు ఉండవచ్చును. ఈ పరిస్థితికి పర్యుకుపోవడం వారికి చాలా కష్టంగాతోస్తుంది ఇతర దేశాలలోని అభివృద్ధి చెందిన సమాజాలు తమ స్వంత పౌరులకన్నా వీరికే ప్రాధాన్యం యిస్తాయని కాదు కాని ఈ సమాజాలు ఎంత త్వరగా, ఎంత గణితిలిగా పెరిగిపోతున్నాయంటే ఉన్నత విద్యావంతులు వస్తే అవి వారిని తిరస్కరించే స్థితిలో లేవు. పుత్రి వారిగా వీరు ఎంతమంది ఉంటారో వివరమైన లెక్కలను సేకరించడం అవసరమన్నా నేను ఒకప్పుడు అనుకునేవాడ (నిజానికి ఈ లెక్కలను రాబట్టడం చాలా కష్టం.) కాని ఇప్పుడు ఆ అవసరం ఎంతమాత్రం లేదని అనిపిస్తుంది. భారత్‌లో ఉన్నత విద్యావంతులు, భారత్ ఉపయోగించుకోగల సంఖ్య కన్నా ఎక్కువ సంఖ్యలో ఉన్నారని నిరాక్షేపణీయంగా చెప్పుకోవచ్చును. కొంతమంది దేశాన్ని వదిలిపెట్టిపోతే భారత్ శక్తి సామర్థ్యాలలో పెద్ద మార్పేమీ ఉండబోదు

వం తెచ్చి పెట్టిన అదుపునీకరణ తాలూకు గాలి వీచింది. నా ఉద్దేశంలో ఇప్పుడ ఈ గాలిపెను గాలిగా మారింది. ఈనాడు సమాచారం రావడం, వంపడం ఎంతో తేలికగా ఉందికాబట్టి అభివృద్ధి చెందిన దేశాలలోని ఉద్దేశాలు, పరిస్థితులు భారత్‌వంటి దేశాలలో గతంలోకన్నా చాలామందికి తెలుస్తున్నాయి. వేరే మాటల్లో చెప్పాలంటే అభివృద్ధి చెందిన దేశాల, వర్తమాన దేశాలమధ్య అంతరం నేడా పెరిగిపోతూ ఉండటమే కాకుండా భారత్‌లో అభివృద్ధి చెందిన వర్గాలు బడుగు వర్గాల మధ్య అంతరం కూడా చకచకా పెరిగిపోతూ వస్తున్నది.

ఆధునిక సైపుణం, విజ్ఞానం కలయున కులు, ఆ సైపుణాన్ని వినియోగించడానికి అడ్డంవచ్చే పరిస్థితులలో రాజీ పడటానికి అయిష్టంగా ఉన్నారు. ఉదాహరణకు (అతి మాక్షణంగా చెప్పాలంటే) టెలిఫోను,యంత్ర పరాయంలో పనిచేసే ఏదో ఒక రకాన్ని పోలవం లేకుండా యువకుడైన వైద్యుడు పనిచేయలేడు. మాట వరుసకు అతడికి ఐదేళ్ళలో టెలిఫోను, చివరకు స్కూటరైనా వచ్చే అవకాశం ఏమాత్రం ఉన్నది? ఏదేళ్ళ అనా కూడా అవకాశం లేదని జవాబు చెప్పుకోవాలి ఉంటుంది. భారత్‌లో కారుకు లేదా స్కూటరుకు కావలిసిన రకం డబు అతడికి ఎక్కడనుంచి వస్తుంది? పట్టణ వాతావరణంలో ప్రాక్టీసు పెట్టుకోవడానికి అతడికి అద్దెఇల్లు ఎల్లా దొరుకుతుంది? అతడి నైపుణ్యం ఎంతో ముఖ్యమైతే తప్ప, అతడు తన విజ్ఞానాని తగినంతగా ఉపయోగంలో పెట్టకుండా దీర్ఘకాలాని గడపాలి రావటం ఎందుకని?

ఈ సమస్యలకు, ఏ రకం పరికరాలు లేకుండా అధునిక వైద్యవృత్తిని నిర్వహించడం సాధ్యంకాదో ఆ పరికరాలను సంపాదించడంలోను ఇబ్బందులు తోడవుతున్నాయి. ఈ సమస్యలని ఎదిరించే పరిస్థితులు ఎంతో విషాదభరితంగా కనబడతాయి. ఇతర సమాజాలలో ఎక్కువ ఆదరణ, సౌకర్యాలు లభిస్తున్నప్పుడు భారత సమాజంలోని పుజనాత్మక వర్గాలు (వైద్యుడు ఏదో చేతికి దొరికిన ఉదాహరణ మాత్రమే) ఎటువంటి లాభంలేని అ్రసెంటీప్ షిప్‌ను ఎందుకు చేయాలి?

భారత్‌లో భవిష్యత్తు బాగుంటుందని, ఇక్కడే ఉండిపోదామని యువజనం అభిమానం చూపించడానికి అడు వస్తువ అంశాలలో ఇవి కొన. వీటికి నిపుణులైన వారిని వలస రానిస్తున్న దేశాలు చాలా కొద్దిగా ఉనాయి. అయితే ఇప్పటికీ ఉన్నత నిపుణులను ఆదరిస్తున్న దేశాలు చాలానేఉనాయి. వారిని నిర్లక్ష్య వైఖరి వరకు తమ దేశంలో ఉంచుకోవడానికి సిద్ధపడుతున్న దేశాలు ఇంకా ఎక్కువే ఉనాయి. (ఇందుకు ఆఫ్రికా ఉదాహరణ) కాని ఈ అవకాశాలు ఉనంతవరకు, అవి పెరుగుతున్నంతవరకు విదేశాలకు వెళ్ళి డబ్బు సంపాదించే ప్రయత్నం చేయాలనుకున్న యువ భారతీయులకు అలా పిల్లేదని చెప్పడం కష్టం.

శ్రీ చంచల్ సర్కార్

విదేశాలకు వలస వెళ్ళినందుకు లేదా విదేశాలలో నివసిస్తున్నందుకు వృద్ధులు ఇప్పటికే ఏదో తప్పు చేశామన్న భావంతో బాధపడుతూ ఉండటం చూశాను. కాని పిల్లల్లో అటువంటి భావం కనబడదు. కుటుంబాలు ఎంతో తొందరగా వర్తుకుపోతున్నాయి. అది సాధారణ విషయంకాదు. ఉన్నత విద్యా సంస్థలలో చదువుకుంటున్న పిల్లలు ఉన్న చలువురు తల్లితండ్రులు సాధారణంగా తమ పిల్లలు విదేశంలోనే ఉండిపోతారన్న సత్యాన్ని ఎంతో నిబ్బరంగా స్వీకరిస్తున్నారు. విదేశాలలో తల్లితండ్రులతోపాటు నివసిస్తున్న ఆ పిల్లలే తరచు తల్లితండ్రులు తిరిగి స్వదేశానికి వెళ్ళకుండా అక్కడే ఉండిపోవడానికి బలవత్తరమైన కారణాలుగా తయారవుతున్నారు. చలు దేశాలలో విదాన వన్న పిల్లలను జాతీయవాదులుగా తయారు చేసే విధంగా రూపాందించబడింది. ఇతర దేశాలనుండి వలసవచ్చే వారిని రానిచ్చే దేశాలలో ఇది మరీ నిజం. అక్కడ భారతీయ తల్లితండ్రులు పిల్లలు తీవ్రమైన జాతీయవాదులుగా తయారవుతారు. తల్లితండ్రులు ఆ దేశంలో బాగా డబ్బు సంపాదించుకుంటున్నారు. కాని ఆదేశం అంటే వారు పూర్తి అభిమానాన్ని ఎందుకు చూపించలేరో పిల్లలకు అర్థం గా ఉంటుంది. భారతదేశం అంటే పస్తులు, దవుర్భాగ్యస్థితి ఉన్న దేశంగా జరుగుతున్న ప్రచారం కూడా వారిని కలుపెడుతున్నది.

బహుశా ఆనలు గొడవ వచ్చినప్పుడు, పదిహేడు లేక పద్దెనిమిది సంవత్సరాల వయస్సులో రంగు ఒక సమస్యగా తయారైనప్పుడు వీరిలో కొందరికి భారత అంటే ఆకర్షణ ఏర్పడుతుంది. కాని కొత్త సమాజాలలో కొన్ని దూరదృష్టితో పిల్లలను మలకంగా తమలో కలిసేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. రాబోవు దశాబ్దంలో ఈ సమాజాలు బహుశా జాతి విదేధాల విషయంలో ఎక్కువ సహనాన్ని పిలవచరుచుకోవచ్చును.

నన్ను భయపెట్టిన మరో విషయం సమాజానికి తాము చేసిన స్వల్పమైన సేవ చదువుకోనివారు లేక శిక్షణ పొందనివారు చేసిన సేవకన్నా ఎక్కువగా ఉన్నవారి పట్ల మనం చూపించే నిరాదరణ. ఒకప్పుడు భారతీలో అతిశక్తివంతమైనదిగా, పాశ్చాత్య దేశాలలో విజ్ఞాన శాస్త్రంలో అతిత్వర విన్న, నేడు ఇక్కడ ఉండిపోదామని యువజనం అభిమానం చూపించడానికి అడు వస్తువ అంశాలలో ఇవి కొన. వీటికి నిపుణులైన వారిని వలస రానిస్తున్న దేశాలు చాలా కొద్దిగా ఉనాయి. అయితే ఇప్పటికీ ఉన్నత నిపుణులను ఆదరిస్తున్న దేశాలు చాలానేఉనాయి. వారిని నిర్లక్ష్య వైఖరి వరకు తమ దేశంలో ఉంచుకోవడానికి సిద్ధపడుతున్న దేశాలు ఇంకా ఎక్కువే ఉనాయి. (ఇందుకు ఆఫ్రికా ఉదాహరణ) కాని ఈ అవకాశాలు ఉనంతవరకు, అవి పెరుగుతున్నంతవరకు విదేశాలకు వెళ్ళి డబ్బు సంపాదించే ప్రయత్నం చేయాలనుకున్న యువ భారతీయులకు అలా పిల్లేదని చెప్పడం కష్టం.

నల్లమడ మురుగు కాల్వ మరమ్మతు

ప్రభుత్వానికి కొండపాటూరు సభ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 4 : నల్లమడ వరద బాధితుల సమావేశం ఫిబ్రవరి 1వ తేదీన కొండపాటూరులో జరిగింది. పొన్నూరు మదాయితి సమితి అధ్యక్షులు శ్రీ దొప్పలపాడి రంగారావు అధ్యక్షతన జరిగింది.

కొమ్మమూరు కాల్వ మండి పెద నందిపాడు వరకు నల్లమడ మురుగు కాల్వకు పంపులు తీయు చాలని, కొమ్మమూరు కాల్వ నడిమటి భాగము నుండి పెదనందిపాడు వంకు మురుగు కాల్వ మధ్యన పుష్కల లంకలు తీయుంచి వరద కట్టలు పోయుటకు ఉత్తర్వు చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు.

కొమ్మమూరు కాల్వ కింద అండర్ టన్నెల్స్ పూడిక తీయించి ఆదనంగా పది తూములు వెయాలని కోరారు. కొమ్మమూరు కాల్వ తూర్పు వైపు నల్లమడకు బాపట్ల—పొన్నూరు రోడ్డు వరకు లంకలు తీసి వెడల్పు చేయుట మనుషులద్వారా సాధ్యం కాదని కావున డ్రడ్జర్లు ద్వారా పని జరిపించాలని మరో తీర్మానంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

నల్లమడకు మళ్లింపుగా ఉన్న నాగిరాజు కాల్వ మరమ్మతుకు డ్రడ్జర్లద్వారా చేయించాలని కోరారు. నాగార్జునసాగర్ ఆదనపు నీరు, నల్లమడ వరద నీరు నల్లమడ మురుగు కాల్వ మట్టం సర్వదా, 7, 8 అడుగులు ఉంటున్నదని ఇందువల్ల పేద్యము,రాకపోకలకు ఆటంకం కలుగుతోందని కావున అవసరమైనచోట్ల ఎంతెనలు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నల్లమడ వరదకు గురియైన అన్ని గ్రామాలకు ఈ ఏడాది శిస్తు మాఫీ చేయాలని, పరపతి సౌకర్యాలు కలిగించాలని కోరారు.

ఈ సమావేశానికి దాదాపు 20 గ్రామాల నుండి 200 మందికి పైగా హాజరయ్యారు. సర్వశ్రీ మాడల వెంకయ్య,అల్లగడ్డ రఘుపయ్య, కొంగర నారయ్య, కొల్లా కోటేశ్వరరావు, జాష్టి పిల్లయ్య, ఏలూరి రామారావు, తాళ్లూరి వెంకటసుబ్బయ్య, కారుమంచి వీరరాఘవయ్య, ప్రభృతులు పాల్గొంటారు. శ్రీ వర్ణనాయుడుమ్మ కన్వీనర్‌గా ఒక నిర్వాహక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

---:o:---

చల్లపల్లిలో వచ్చినది భూకంపనం కాదు

బందరు, ఫిబ్రవరి 4 : ఫిబ్రవరి 1 వ తేదీన చల్లపల్లి, వక్కలగడ్డలో భూకంపనం జరిగినట్లు వచ్చిన వార్త గురించి, దివితాలూకాలో పరిశోధన జరుపుతున్న ఆయిల్ అండ్ నాచురల్ గాస్ కమీషనువారు 5 టన్నుల శక్తిగల ఒక బ్రేగేడును పిల్చుటం వల్లనే ఈ సంఘటన జరిగినదిగాని, భూకంపన మాత్రం ఇది కాదని, ఈ కమీషను అధికారితో చర్చించిన శాసన సభ్యులు, మాజీ మంత్రి శ్రీ పై. శివరామప్రసాద్ తెలియచేశారు. 134 అడుగులతో తన ప్రేలినట్లు, దీనివలన ఎలాంటి ప్రమాదం లేదని ఆ అధికారులు తమతో చెప్పినట్లు శ్రీ శివరామ ప్రసాద్ చెప్పారు

(8వ కాలం తరువాయి)

పుట లేదు. కారణము రోడ్డు రవాణా సంస్థ అధికార్లు శ్రద్ధ వహించుట లేకపోవుటచేత పనంతవాడవరకు వచ్చి పోవుట జరుగుచున్నది. ప్రతి రోజు 4 ట్రిప్పులు తిరిగే బస్సు 4 సూసులునుండి హనుమాన్ జంక్షన్‌కు బస్సు వెళ్లుట లేదని అధికార్ల దృష్టిలో లేకపోవుట ప్రజలను ఆశ్చర్యచకితులను చేయుచున్నది. కాక నైనా అధికార్లు ఒక సారి ఏలూరునుండి బయలుదేరి ఆ రూటులో హనుమాన్ జంక్షన్‌కు వచ్చి పనంతవాడవరకు నడిపే బస్సు హనుమాన్ జంక్షన్ వరకు రాని కారణము ఏమిటో తెలుసుకొని ప్రజల యిక్కట్లను తీర్చవలసినదిగా కోరుచున్నాను.

(హనుమాన్‌జంక్షన్) ఎ. వి. కృష్ణారావు.

లేఖలు

తుఫాన్ బాధితులు : ప్రభుత్వ ధోరణి

అయ్యా!

గత నవంబరు 7 గాలివాన నష్టమునకు గురియైన రైతాంగమునకు ఏ సహాయము,

ఖమ్మ జిల్లా హోమియో వైద్యుల సభ

ఖమ్మం, ఫిబ్రవరి 4: ఖమ్మం జిల్లా హోమియోపతియో వైద్యులు సభ శ్రీ ఆర్. కేశవరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ చోళ్ళపల్లి సుందర్‌రాజ్‌ముఖ్య అతిథిగా వచ్చారు. శ్రీ జి. కోటేశ్వరరావు హోమియో మూల పురుషుడైన శ్యామ్యూల్ హానిమన్‌కు జోహారులు అర్పించడంతో సభ ప్రారంభమయింది.

డాక్టర్ కె. కోటయ్య తమ ప్రారంభ గంధీ ఉపన్యాసములో హోమియోపతి వైద్య విధానాన్ని వివరించారు. డాక్టర్ టి. వి. రమణయ్య మాట్లాడుతూ హోమియోపతి పేదలపాలిటి కల్పతరువు అని అభివర్ణించారు. డాక్టర్ జగన్నాథరావు హోమియోపతి శాస్త్రమును గురించి ప్రసంగించారు. డాక్టర్ జి. రంగారావు, శ్రీ యం. కేశవరావు తదితర ప్రముఖులు హోమియోపతి వైద్య విధానాన్ని ప్రశంసించారు.

డాక్టర్ హరిసత్యం కృతజ్ఞతాభివందన ములతో జయప్రదంగా సభ ముగిసింది. జిల్లా హోమియోపతియో వైద్యుల సంఘము ఏర్పాటు అయింది. సంఘ అధ్యక్షులు డాక్టర్ కె. కోటయ్య, ఉపాధ్యక్షులు డాక్టర్ జనార్దనరావు కార్యదర్శి: డాక్టర్ హరిసత్యం, కోశాధికారి: శ్రీ బి. సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్. కేశవరావు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ జి. రంగారావు, శ్రీ జి. యం. తిలకు, శ్రీ పి. రామమోహన్‌రావు, శ్రీ యం. కేశవరావు, శ్రీ బి. ఖుల్లిభుజన్నరావు, డాక్టర్ టి. వి. రమణయ్య, శ్రీ హరి సుబ్రహ్మణ్యం.

కృష్ణాజిల్లా జమీ గొల్వేపల్లిలో విశ్వకవి విద్యానికేతన్ రజతోత్సవ వార్షికోత్సవం రాష్ట్ర హోంమంత్రి జలగం వెంగళరావు అధ్యక్షతన జరిగింది. ఈ చిత్రంలో విద్యాలయ సంస్థాపకులు శ్రీ జనార్దనరావు గుడివాడ కళాశాల ప్రిన్సిపాల్ వై. వెంకటేశ్వరరావు, జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. కోటేశ్వరరావు, సమాచార మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావుగారలను చూడవచ్చు.

గోవాలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు బిర్లాకు లైసెన్సు

ప్రభుత్వ నిర్ణయం పునరుద్ఘాటన: పార్లమెంటు సలహా సంఘంలో వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: రు.30 కోట్లు పెట్టుబడితో గోవాలో ఎరువుల కర్మాగారాన్ని స్థాపించడానికి బిర్లాలకు లైసెన్సు ఇవ్వడాన్ని పారిశ్రామిక అభివృద్ధిశాఖ పార్లమెంటరి సంఘంలో నిన్న పరిశీలించారు. కాని ఆ సమావేశం అనంతరం ప్రభుత్వ ప్రతినిధి పత్రికలవారితో మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు.

కంపెనీ డైరెక్టర్లకు గతిత గౌరవభృతిని నిర్ణయించే సమస్యనుగురించి కూడా యీ సమావేశం పరిశీలించింది.

మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా మాట్లాడుతూ, 1966-67లో అప్పటి ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, మాజీ పెట్రోలియం శాఖామంత్రి శ్రీ అశోక్‌మెహతా శ్రీ ఎస్. కె. పాటిల్‌ల పత్రికల్లో బిర్లాలకు యీ లైసెన్సు మంజూరుచేయటం జరిగిందని ఆరోపించారు.

పారిశ్రామికాభివృద్ధి శాఖ ప్రస్తుత కార్యదర్శి, శ్రీ స్వామినాథన్, అప్పటి పెట్రోలియంశాఖా కార్యదర్శి, ప్రస్తుత గోవా లెఫ్టినెంట్ గవర్నర్ అయిన శ్రీ నకుల్ సేన్‌పై శ్రీ గుప్తా ఆరోపించారు.

ప్రభుత్వం వాదిస్తున్నట్లు, ఈ లైసెన్సు పెట్రోలియం శాఖ సూచనపై మంజూరు చేసినా, పారిశ్రామికాభివృద్ధిశాఖే స్వయంగా ఇచ్చినా, యిది పారిశ్రామిక తీర్మానానికి విరుద్ధమని శ్రీ గుప్తా అన్నారు. ఎరువుల ఫ్యాక్టరీలను ప్రభుత్వ రంగంలోనే నెలకొల్పడం జరుగుతుందని శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీకి కూడా యిది విరుద్ధమన్నారు.

గోవా ఫ్యాక్టరికి లైసెన్సు కోసం మొదట శేవనాయీ కంపెనీ దరఖాస్తు పెట్టింది కాని బిర్లాలకు అనుకూలంగా ఆ పంథా తప్పుకొన్నదన్నారు. ఈ ప్రాజెక్టును ప్రభుత్వ రంగంకన్నా ప్రయివేట్ రంగంలోనే నెలకొల్పాలని సహాయం చేస్తున్న అమెరికా పట్టుపట్టిందనీ ఈ పత్రికీకి ప్రభుత్వం లొంగిపోయిందనీ శ్రీ గుప్తా ఆరోపించారు.

కొత్త కాంగ్రెసు నాయకుడు శ్రీ జ్యోతి అల్వా శ్రీ గుప్తా చెప్పిన వివరాలతో ఏకీభవించారు.

బిర్లాలకు లైసెన్సు ఇచ్చివుండవలసింది కాదని యీ సమావేశంలో పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫఖరుద్దీన్‌అలీ అహమ్మద్ అంగీకరించినట్లు శ్రీ గుప్తా పేర్కొన్నారు. కాని యీ సమావేశం వివరాలను పత్రికలవారికి తెలిసిన శ్రీ సోమనాథన్ మాత్రం యీ విషయాన్ని ఖండించారు.

ఈ లైసెన్సును మంజూరు చేసే విషయం ముఖ్యంగా పెట్రోలియం శాఖదని, ఆ శాఖవిషయాలను యీ సంఘం పరిశీలించే వీలు లేదని శ్రీ అహ్మద్ చెప్పారని శ్రీ స్వామినాథన్ అన్నారు.

సర్వాపురంలో గీతా జ్ఞాన పూర్తి

సర్వాపురం, ఫిబ్రవరి 4: శ్రీ కాళహస్తి శుకబ్రహ్మ ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశ ఆనందగిరి స్వాముల వారిచే నిర్వహింపబడిన 42 వ గీతాయజ్ఞం డిసెంబరు 23 వ తేదీన ప్రారంభింపబడి జనవరి 11 వ తేదీ నాటికి పరిసమాప్తమయింది.

ప్రారంభోత్సవ సభకు పురపాలక అధ్యక్షుడు శ్రీ చెరుకూరి లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. సబ్‌కలెక్టరు శ్రీ టి. ఆనంద కుమార్ సభా ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ స్వాములవారు ప్రతిరోజు ఉదయం యోగివాశిష్ఠం, సాయంకాలం భగవద్గీత ప్రవచనం చేశారు.

శ్రీ అరికేశవ ఎండెరుమానార్ దేవస్థాన ఆవరణలో నిర్మింపబడిన బ్రహ్మాండమైన పందిరిలో వేలాది పండిత పామరులు శ్రీ స్వాములవారి భగవద్గీత ఉపన్యాసాలు విని పునీతులయ్యారు.

పరిసమాప్తి సభకు దేవాదాయ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు విచ్చేశారు. వేలాది ప్రజలకు భగవద్గీత విశిష్టతను సులభ శైలిలో మృదుపదభరంగా తెలియజేసిన శ్రీ స్వాములవారికి మంత్రి కృతజ్ఞత తెలియజేస్తూ, భగవద్గీతయందలి సారమును గ్రహించి ప్రతి ఒక్కరు తదనుగుణంగా ప్రవర్తించవలసిందని ఉద్బోధించారు.

12 వ తేదీనసుమారు 5 వేల మందికి అన్నసమారాధన జరిగింది. (స్వ. వి.)

ప్రగతిశీలకమైన మార్పులను సిండికేట్ వ్యతిరేకించింది

పార్టీలో చీలికకు కారణం అదేనని చిత్తూరు సభలో సుబ్రహ్మణ్యం వివర్ణ

చిత్తూరు, ఫిబ్రవరి 4: అవిభక్త కాంగ్రెసులో అధిక సంఖ్యాక కాంగ్రెసు వాదులు సోషలిస్టు కార్యక్రమాల ద్వారా ప్రజాస్వామ్య ఆర్థిక స్థితిగతులు మెరుగు పరచడానికి కృషి చేయాలనీ ఆకాంక్షించగా, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ నిజలింగప్పల నాయకత్వంలోని చిన్న సిండికేటు ముఠా పార్టీ విధానాలలో అన్ని మార్పులను ప్రతిఘటించింది అని కాంగ్రెసు మాజీ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

నిన్న ఇక్కడ చిత్తూరు జిల్లా రాజకీయ మహాసభకు హాజరైన అనంఖ్యాక ప్రజల నుద్దేశించి ఆయన ప్రసంగించారు.

కాంగ్రెసులో సిండికేటుకు, ఇతరులకు వచ్చిన అభిప్రాయ భేదాలకు పరిదాబాద్ సమావేశంలో నిర్దిష్టరూపం సంతరించిందని ఆయన చెప్పారు.

పరిదాబాద్‌లో పార్టీ తన ఆర్థిక విధానాలను గురించి స్పష్టమైన నిర్ణయాలేవీ తీసుకోలేకపోయింది కాని, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ నిజలింగప్పల ప్రసంగంవలన వారు కాంగ్రెసు విధానాలలో పెట్టి మార్పులకయినా వ్యతిరేకులు అను వివయం విదిత మయింది అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం.

కడలూరులో ప్రసంగం

నిన్న కడలూరులో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీలో వివాదం ప్రగతి శీలాన్ని తగ్గించ గోరే వారికి, సోషలిజం వైపు శీఘ్రంగా పురోగమించ గోరే ఇతరులకు మధ్య ఏర్పడిన వివాదం అని పేర్కొనారు.

కాంగ్రెసులో శ్రీమతి ఇందిరాగాంధీవారు కత్వంలోని అభ్యుదయ వర్గాలవారు పార్టీలో తమ సంఖ్యాధిక్యత ఋజువు చేసుకొన్నారు. బ్యాంకుల జాతీయకరణ వంటి అధికారపక్షాలు తీసుకున్న చర్యలు తాము నిజమైన కాంగ్రెస్ అని ఋజువు చేసాయి అని ఆయన అన్నారు.

అంతకు ముందు స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు చెందిన జాతీయ విద్యార్థి కాంగ్రెసువారు తమకు వ్యతిరేకంగా జరిపిన నల్ల జెండాల ప్రదర్శన గురించి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావించి, ఇట్టి ప్రదర్శనలు అవి కావలని ఏర్పాటు చేసిన వారి బలహీనతను ఆరోపించారు.

కొత్త కాంగ్రెసు నాయకుడు శ్రీ జ్యోతి అల్వా శ్రీ గుప్తా చెప్పిన వివరాలతో ఏకీభవించారు.

కోరుకొండలో హరే రామ భక్త సమాజం

ఉపన్యాసములు అన్నదాన కార్యక్రమం

కోరుకొండ, ఫిబ్రవరి 4: తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ శ్రీ హరేరామ భజన భక్త సమాజం వారిచే ప్రతి సంవత్సరము కార్తీక మాసం వెలరోజులు వార్షికముగాజరుపబడుచున్న పూజ, అన్నదాన ఉపన్యాస వంకీర్తనాది కార్యక్రమములు మంగళవారం దశమి వరకు పెంచబడి మరునాడు ద్వాదశిరోజున సుమారు 500 మంది బీదలకు అన్నదానము, 60 మంది సాధువులు, వికలాంగులకు తర్ఫీదునిచ్చుటలో అయిదు దినములు ముగిశాయి. శ్రీ సమమర్తి శ్రీరామమూర్తి మోక్ష సిద్ధి వెంకటనర్సయ్యపాకయాజీ పీఠాధిపతులు (హరి పత్రిక సంపాదకులు శ్రీ కుందుర్తి రామనాథ్ (బందరు) శ్రీమాన్‌పరాశర సుదర్శన భట్టర్ అయ్యవార్లు మొదలగు వారు ఉపన్యసించారు. సమాజ కార్యదర్శి కపిలవాయి సుబ్బారావు కృతజ్ఞతాభివందనములు సమర్పించారు.

ఈ కార్యక్రమములు 40 రోజులలోసుమారు 2 వేల మంది బీదలకు కార్యక్రమములను చూచుటకు విచ్చేసిన సుమారు వెయ్యిమంది భక్తులకు అన్నదానము జరుపబడింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ

గాంధీజి శతజయంతి సంవత్సరము

ఆంగ్లంలో వ్యాస రచన పోటీ

"విద్యుదీకరణము — గ్రామీణ విద్యుదీకరణము — దాని ప్రభావము — ప్రయోజనములు"

1. ఈ ఏడాది గాంధీజీ శతజయంతి సంవత్సరము అయినందున్నదుగా, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ పై విషయము పైన ఒక వ్యాసరచన పోటీ ఏర్పాటు చేసినది.
2. కళాశాలలు, పాఠశాలలలోని 14 సంవత్సరములకు పైబడిన వయసు గల విద్యార్థులు ఇందు పాల్గొనవచ్చును.
   అభ్యర్థులు తాము చదువుచున్న కళాశాలకు అధికార్ల పద్ధ నుంచి తాము పనిచేయు సంస్థకు చెందిన విద్యార్థులుగా భువనగిరిస్తూ పొందినసర్టిఫికేట్‌ను, తమ వ్యాసములతో పాటు జతపర్చి పంపవలెను.
3. కళాశాలకు, ఒకటి, పాఠశాలకు మరియొకటి వంతున రెండు విభాగములవ్యాసరచన పోటీలు వుండగలవు. పాఠశాల పరిధిలో, ఒకే పనల్ హైస్కూళ్ళు కూడా చేరగలవు. కళాశాల పరిధిలో పాలిటెక్నిక్కు, సాంకేతిక కళాశాలలు కూడా చేరగలవు. ఈ పోటీకి పోస్టు గ్రాడ్యుయేట్‌లను అనుమతించరు.
4. బహుమతులు:—
   కళాశాల విద్యార్థులకు:—మొదటి బహుమతి రు. 500, రెండవ బహుమతి: రు. 200, ఒక్కొక్కటి రు. 50 వంతున ఆరు బహుమతులు.
   పాఠశాల విద్యార్థులకు:—
   మొదటి బహుమతి రు. 250, రెండవ బహుమతి. రు. 100. రు. 25వంతున ఆరు బహుమతులు.
5. వ్యాసములు ఇంగ్లీషులో లేదా హిందీలో సుమారు 2000 పదములకు మించకుండా కాగితమునకు ఒకే వైపున ఇరువైపుల తగినంత స్థలమువదలి చక్కగా చేతితో వ్రాసి పంపవలెను.
6. వ్యాసములు స్వీకరించుటకు ఆఖరు తేది : 28-2-1970.
7. వ్యాసము లన్నింటిని వ్యాసపోటీ కమిటీవారుకు అందజేయవలెను.

పల్లికు రిలేషన్స్ ఆఫీసర్,
ఏ. పి. స్టేటు ఎలెక్ట్రిసిటిబోర్డు, విద్యుత్ సౌధ,
2వ అంతస్తు, హైదరాబాదు 4.

సెక్రటరీ
ఏ. పి. ఎస్. ఇ. బి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటిబోర్డు

టెండరు నోటీసు

Grams: Operation Telephone: 3307

ఈ క్రింద తెలియజేసిన పనులకు నిర్ణీత షెడ్యూలులో సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజినీర్, ఆపరేషన్, విశాఖపట్నం-2 వారు ఆయా పనుల ముందు తెలిపిన తేదీలలో మ. 3 గంటల వరకు స్వీకరించెదరు.

క్ర. సం.	పనివివరము	కాంట్రాక్టు తరహా	సుమారువిలువ	ధరావతు	టెండరుడాక్యుమెంటు ఖరీదు	టెండర్లు స్వీకరించు ఆఖరు తేది	టెండరుపెడ్యూలు అమ్మకము ప్రారంభము తేది	టెండరుపెడ్యూలు జారీకి ఆఖరు తేది
			రూ.	రూ.	రూ.పై.			
9/69-70	టి. బి. వార పశ్చిమపక్క వద్ద సిబ్బంది నివాస గృహముల నిర్మాణం.	టి 2	3,63,000	9,100	15-45	5-3-70	7-2-70	3-3-70
10/69—70	ధరకొండవద్ద సిబ్బంది నివాసగృహముల నిర్మాణం.	టి 2	51,000	1,275	10-30	25-3-70	21-2-70	23-3-70
11/69-70	నప్పర్లవద్ద సిబ్బంది నివాస గృహముల నిర్మాణం.	టి 2	51,000	1,275	10-30	25-3-70	21-2-70	23-3-70
12/69-70	పూజారిపాళెంవద్ద సిబ్బంది నివాస గృహముల నిర్మాణం.	టి 2	51,000	1,275	10-30	25-3-70	21-2-70	23-3-70
13/69-70	పెదవలసవద్ద సిబ్బంది నివాసగృహముల నిర్మాణం.	టి 2	51,000	1,275	10-30	25-3-70	21-2-70	23-3-70

టెండరు డాక్యుమెంట్లు ఖరీదును పేమెంటు ఆఫ్ అకౌంటెంట్, ఎక్సిక్యూటివ్ ఇంజినీర్, విశాఖపట్నం 2 వారి పేర్న క్రాస్‌చేసిన డిమాండు డ్రాఫ్టును పైన తెలుపబడిన ఆయా పనుల ముందు తెలిపిన తేదీలలో సూపరింటెండింగ్ ఇంజినీరు వారి కార్యాలయము, ఆపరేషన్, విశాఖపట్నం-2 నందు దాఖలుపర్చి టెండరు డాక్యుమెంట్లను పొందవచ్చును.

టెండర్లు గడువు తేదీలో సాయంత్రము 4 గంటలకు, ఆ సమయమునకు హాజరైన టెండరర్ల సమక్షమున తెరవబడును.

పోస్టుద్వారా టెండరు పెట్టి పంపినప్పుడు చేరుటలో జాప్యమునకుగాని, లేదా మార్గమధ్యలో వాటికి సంభవించు ఎలాంటి నష్టములకు గాని ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

ఎట్టి పరిస్థితులలోనూ టెండరు డాక్యుమెంట్లు ఖరీదు తిరిగి యివ్వబడదు.

సరావతు పూర్తి నిలువకు డిమాండు డ్రాఫ్టును టెండరుకు జతపర్చుకున్నను, ధరావతును జతపర్చినట్లు టెండర్లు వుంచిన కవరు పై భాగమున స్పష్టంగా వాయుస్తూ, పదరు కవర్లు విప్పకనే, తిరిగి పంపివేయబడును.

విజయము పొందిన టెండరరు అగ్రిమెంటు ప్రామిసరీ నోటుకు గాను రు. 2-30 ల స్టాంపుపేపర్లు వెంటనే చెల్లించవలెను.

ఏ కారణము చెప్పకుండా ఏ టెండరును లేదా అన్నింటిని నిరాకరించు హక్కు ఈ క్రింది సంతకపువారునిచే రిజర్వు చేసుకొనబడినది.

(సం.) పి. వి. బి. కృష్ణారావు,
సూపరింటెండింగ్ ఇంజినీర్.

శ్రీకాకుళంలో త్యాగరాజ వర్ధంతి ఉత్సవాలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 4: శ్రీ త్యాగరాజ స్వామి126వవర్ధంతిఉత్సవాలు స్థానికటౌనులో హాలు క్లబ్బులో గత నెల 27 నుంచి 29 వరకు జరుపబడినవి.

ఉత్సవాలను శ్రీమతి ప్రభావతి యుగంధర్ ప్రారంభించారు.

తొలి రోజున విజయనగరం సంగీత కళాశాలకు చెందిన ప్రొఫెసర్ బి. లక్ష్మీనారాయణ గాత్ర కచ్చేరి, పక్క వాద్యాలను శ్రీ కె. కృష్ణమాచార్యులు వయోలిన్, శ్రీ వి. నరసింహమూర్తి మృదంగం నిర్వహణ జరిగింది.

రెండవ రోజు, సభా కార్యక్రమాలకు శ్రీ ఆర్.ఎల్.ఎన్. దొర అధ్యక్షత వహించారు.

త్యాగరాజ కీర్తన మధ్య శ్రీ కె. ముఖలింగం గానం చేశారు. శ్రీమతి భారతీమణి వయోలిన్, శ్రీ ఎం.కె. ఆర్ ప్రసాద్ మృదంగం వాయించారు. మూడవ రోజున, బహుమతి ప్రదానోత్సవ సభకు శ్రీ ఆర్.వి. విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. అదనపు జిల్లా జడ్జి, శ్రీ సేతు మాధవరావు, సంగీత విద్వాంసులకు బహుమతులు వంచి పెట్టారు.

శ్రీ బి. రామచంద్రరావు శ్రీ కె. ముఖలింగం, శ్రీ ఎస్. సత్యనారాయణ, శ్రీ ఎం.కె ఆర్. ప్రసాద్, శ్రీ దానయ్యభాగవతార్, శ్రీ డి. నరసింహం గార్లకు శాలువలు బహూకరించబడినవి. శ్రీమతులు ఆర్.వి. పద్మ, సి. రమణమ్మ, సుశీలగార్లకు బహుమతులు ఇవ్వబడినవి.

తిలకుపాలెంలో మొన్న డాక్టర్ టి.ఎల్. నరసింహారావు అధ్యక్షతను, గాంధీజీ వర్ధంతి కుష్ఠు వ్యాధి నిరోధక దినోత్సవం జరుపబడింది. శ్రీ ఆర్.ఎల్.ఎన్. దొర, డాక్టర్ ఎస్. చిట్టిబాబు, శ్రీ బి.ఎస్ శాస్త్రి, శ్రీ టి. కె. గుప్తా ప్రసంగించారు.

- - -:o:- - -

ప్యారీ కంపెనీ సిబ్బంది రిపబ్లిక్ దినోత్సవం

తాడేపల్లి, ఫిబ్రవరి 4: ప్యారీ కంపెనీ ఉద్యోగులు కంపెనీ ఆవరణలో రిపబ్లిక్ దినోత్సవము మనంగా జరుపుకున్నారు. కొత్తగా నిర్మించిన బహిరంగ వేదిక 'ప్రియదర్శిని'పై సభ ఏర్పాటు చేశారు. సంస్థ ఉద్యోగులందరు కలసి వెలకొల్పిన ప్యారీస్ ఫైనాన్స్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ మోటూరి ఆదినారాయణరావు అభినందనలకు స్వాగత మిచ్చారు. శ్రీ ఇ. వి. పి. ప్యారీ లిమిటెడ్ తాడేపల్లి బ్రాంచి ప్రారంభోత్సవం చేసి సభకు అధ్యక్షత వహించారు. ప్యారీస్ ఫైనాన్స్ సొసైటీ వారి అధ్యక్షులు సాంబశివరావు ప్రసంగించారు. శ్రీ మోటూరి ఆదినారాయణరావు వేదిక నిర్మాణానికి సహకరించిన మిత్రులను, శ్రేయోభిలాషులను కృతజ్ఞతాపూర్వకంగా సమర్పణ చేశారు.

మ్యూరియేట్ పొటాష్ 60% K

సిరిని సమకూర్చే ఎరువు పొటాష్

అత్యధిక పరిపంట దిగుబడికి, హెచ్చులాభాలకు
మ్యూరియేట్ పొటాష్ అనివార్యమైనది

వరి నాట్లకు ముందు
మ్యూరియేట్ పొటాష్ ఎకరానికి 40 కి. గ్రా + అమ్మోనియం ఫాస్ఫేటు లేదా డై అమ్మోనియం ఫాస్ఫేటు కలిపి వాడాలి

నాటిన 3-4 వారాల తర్వాతన్నూ, 6 వారాల తర్వాతన్నూ మొత్తం 35-40 కి. గ్రా. మ్యూరియేట్ పొటాష్ తో యూరియా కలిపి వాడిన పొడవైన కంకులు, బరువైన గింజలు, అత్యధిక దిగుబడి వచ్చును.

దేశమంతటా జరిగిన పరిశోధనలలో పొటాష్ పంటలపై వాడుటవల్ల 15% పంట దిగుబడి పెరిగింది. మీరు నేడే పొటాష్ వాడుట మొదలు పెట్టండి.

వివరాలకు
ఇండియన్ పొటాష్ సప్లై ఏజన్సీ లిమిటెడ్
పోస్ట్ బాక్సు నెం 1533 సికింద్రాబాదు

AEI
డి ఒ సి 80
మోటరు స్టార్టరును కొనునప్పుడు ప్రపంచ ప్రఖ్యాతి అనుభవము మీ పనరు ఫ్యాక్టరీలో మీ కొరకే పనిచేస్తున్నట్లుగ యుండును.

ఎఐఇ మోటరు స్టార్టరునే అడగండి. ఇది 3 ఫేస్ ఓవర్ లోడ్ లేక సింగల్ ఫేస్ స్థితిగతుల అదుపునకు తగిన రక్షణ కల్పించుచూ మోటరు కాలిపోకుండ కాపాడును.

కనెక్షన్ దాడ్డిపైనున్న కనెక్షనను మలుపుగ చూడుటకు చేయబడినది. గంటకు 40 సార్లు స్టార్టు చేయుటకు అనువుగ యున్నది.

ఒక ఎఐఇ డి ఒ సి 80 స్టార్టర్ పరావరి లైనుపై మోటరు స్టార్టరు 1.2, 3.5 మరియు 7.5 గల 5 వివిధ హా.వ. గల ఏ ఒక్క దానినైనా కలిగి యుండగలదు. ఇందు మూలముగా ఏ స్టార్టు లేవల్ మరియు ఇన్వెంటరీ తక్కువ చేయబడును.



AEI
డి ఒ సి 80
మోటరు స్టార్టర్

KALPANA-AEI 25 TEL

ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
(ఎ.ఇ.ఐ. డివిజన్)
కలకత్తా . గౌహతి . భువనేశ్వర్ . పాట్నా . కాన్పూర్ . న్యూఢిల్లీ . చండీగఢ్ . జైపూర్ . బొంబాయి . కోయంబత్తూర్ . నాగపూర్ . జబల్‌పూర్ . మద్రాసు . అహమ్మదాబాద్ . బెంగుళూరు . సికింద్రాబాద్ . ఎర్నాకులం

అనుమతి పొందిన డీలర్లు

విశాఖపట్నం: [illegible] స్ట్రీట్, మార్కాపూర్ విజయనగరం: గాంధీ మిల్లు స్ట్రీట్, రాజమండ్రి: శ్రీ వాసం రాజారావు [illegible] స్ట్రీట్, [illegible] రోడ్, కాకినాడ: [illegible] & రావు, కావేటి [illegible], నెల్లూరు: సుందరరామలు & కంపెనీ, గాంధీబజార్, [illegible] ఇంజినీరింగ్ కంపెనీ, బ్యాంకర్స్, చిత్తూరు: [illegible] కంపెనీ, పాలకొల్లు, తీరాల/తెనాలి: యునైటెడ్ ఎలక్ట్రిక్ కంపెనీ, [illegible] & జనరల్ స్టోర్స్, గాంధీబజార్, అనంతపూర్: జిల్లా సహకార ఎలక్ట్రికల్ స్టోర్స్, [illegible] & జనరల్ స్టోర్స్, మదనపల్లి: యునైటెడ్ ఎలక్ట్రికల్స్, మెయిన్ బజారు, కడప: [illegible] అగ్రికల్చరల్ స్టోర్స్, [illegible] రోడ్, ఎర్రోని: మహేశ్ ఇంజినీరింగ్, మార్కండేయ దేవాలయంవద్ద, కర్నూలు జిలా: గుండా సుబ్రహ్మణ్యం, సంధ్యాల.

భారత్‌కూ అమెరికా పెట్టుబడుల పెంపు

ఎగుమతి వస్తూత్పత్తి పరిశ్రమలకు సహాయం : కేంద్రమంత్రి భగత్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 :

భారత్‌లో అధికంగా ఎగుమతి వస్తూత్పత్తి పరిశ్రమల స్థాపనకు అమెరికా నుంచి ఇతోధికంగా పెట్టుబడులు లభించగలవని తెలియవచ్చింది.

విదేశ వాణిజ్య మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ వాయుమార్గాన ఉపరాష్ట్రపతి వాణిజ్య ప్రతినిధి వర్గం అక్కడ జరిపిన చర్చల సందర్భంలో ఈ సూచన కానవచ్చింది.

మార్కెట్ పరిశోధన, ఎగుమతి ఉత్పత్తుల అభివృద్ధికి పెక్కు సంస్థలను భారత ప్రభుత్వం నెలకొల్పగలదని కూడా శాంచెడుతున్నది.

ఈ ప్రతినిధివర్గం అమెరికా నుంచి నిన్న తిరిగి వచ్చింది. ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ భగత్ ప్రత్యేక విలేకరులతో మాట్లాడుతూ తమ ప్రతినిధివర్గం లక్ష్యాలు రెండు అని, ఒకటి 1969–70 లో 35 కోట్ల డాలర్ల మేరకు గల ప్రస్తుత ఎగుమతుల పరిమాణాన్ని పరిరక్షించడం, రెండవది అమెరికా చేసుకునే దిగుమతులలో సాధ్యమయినంత ఎక్కువగా భారత్ నుంచి దిగుమతి చేసుకొనేట్లు చేయడమని చెప్పారు. అమెరికా చేసుకునే దిగుమతుల స్థాయి ప్రస్తుతం 34 బిలియన్ డాలర్లు కాగా రానున్న నాలుగు దేశాల్లో ఇది 43 బిలియన్ల డాలర్లకు పెరగగలదని భావించబడుతున్నది.

ఈ ప్రతినిధివర్గం అమెరికాలో ప్రభుత్వాధికారులతోను, అమెరికన్ అర్థికవేత్తలు, దిగుమతిదారులు, పారిశ్రామికులతోను కూడా చర్చలు జరిపింది. శ్రీ భగత్ అమెరికా విదేశాంగమంత్రి రోజర్స్‌తోను, వాణిజ్యమంత్రి స్టేట్స్‌తోను కూడా చర్చలు జరిపారు.

అమెరికా పారిశ్రామిక అవసరాలన్నింటా అంతరం వున్నదని ప్రత్యేక కృషి ద్వారా భారత్ ఈ అంతరాన్ని భర్తీ చేయగలదని ఈ చర్చల సందర్భంలో తెలుగొన్నట్లు శ్రీ భగత్ చెప్పారు.

అమెరికా పారిశ్రామిక అవసరాలను భారత్ గుర్తించి ఎగుమతుల ద్వారా ఆ అవసరాలు తీర్చడానికి భారత్‌కు అమెరికా సహకరించాలని మాత్రప్రాయంగా అంగీకారం కుదిరిందని శ్రీ భగత్ తెలిపారు.

మూడవ దేశానికి భారత్ ఎగుమతుల విషయంలో కూడా అమెరికా సహకారం లభ్యం కాగలదని ఆయన తెలిపారు.

అమెరికాకు ప్రస్తుతం భారత్ ఎగుమతులు 35 కోట్ల డాలర్ల మేరకు కలవని వాటిని రెట్టింపు చేసే లక్ష్య సాధనకుగాను మనం పథకం వేసుకోవలసి వున్నదని శ్రీ భగత్ అన్నారు.

విదేశ వాణిజ్య శాఖాకార్యదర్శి శ్రీ కె. బి. లాల్ మాట్లాడుతూ భారత్ తన ఎగుమతులను రెట్టింపు చేయడమే కాక, 50 కోట్ల డాలర్ల మేరకు వాటిని విస్తరించాలని అమెరికన్‌లు అంగీకరించారని అన్నారు.

విద్యుత్‌పరికరాలు, ఉక్కు పరికరాలు. విద్యుత్, జనరేటర్లు, ట్రాన్స్‌మిషన్ పరికరాలు వంటివి అమెరికాకు భారత్ ఎగుమతిచేయవచ్చునన్నారు

తమ ప్రతినిధివర్గం అమెరికాలో జరిపిన చర్చలు సంతృప్తికరమైనట్లు శ్రీ భగత్ చెప్పారు

గోటూ ఒప్పందంకింద దీర్ఘకాలికప్రాతిపదికపై ఎగుమతి ఒప్పందాన్ని మరి మూడు సంవత్సరాల పాటు పొడిగించడానికి భారత్, అమెరికాలు అంగీకరించినవని శ్రీ కె. బి. లాల్ తెలిపారు

ప్రస్తుత ఒప్పందం 1971 ఏప్రిల్ 1 వ తేదీతో ముగియనున్నది

——:o:——

జనవరి 26 న న్యూఢిల్లీలో రిపబ్లిక్ ఉత్సవానికి విచ్చేసిన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి త్రివిధ బలాధిపతులు, సర్వసేనాని మానెక్‌షా, అడ్మిరల్ భటర్జీ, ఎయిర్ చీఫ్ మార్షల్ లాల్ స్వాగతం ఇస్తున్నప్పటి చిత్రం

నాల్గవ ప్రణాళికా కాలంలో

రాష్ట్రంలో వ్యవసాయకూలీలకు గృహ నిర్మాణ పథకాలు

రు.10 కోట్ల ఆవృత్తనిధి ఏర్పాటు: మంత్రి శ్రీ రాజనరసింహ వెలడి

కర్నూలు ఫిబ్రవరి 4:

నాల్గవ ప్రణాళికలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మిక సామాజిక గృహ నిర్మాణ పథకాలకు గాను రు. 10 కోట్ల ఆవృత్తనిధి ఏర్పాటు చేయబడిందని రాష్ట్ర గృహ నిర్మాణ, క్రీడా వ్యవహారాల మంత్రి శ్రీ సి. రాజనరసింహ నిన్న ఇక్కడ తెలియచేశారు.

1970–71 ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణ పథకాల అమలుకుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 5 కోట్లు కేటాయించిందని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారులకు సామాజిక గృహ నిర్మాణ పథకాల (సోషల్ హౌసింగ్ స్కీమ్సు) క్రింద ఖర్చులో 75 శాతం మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందనీ, 25 శాతం, కార్మికులు సమకూర్చుకోవాలనీ, మంత్రి తెలియచేశారు.

ఇండ్ల స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చి పెడుతుంది.

రాష్ట్రంలో ప్రతిజిల్లాలో ఈ సామాజిక గృహ నిర్మాణ పథకాల అమలుకు రెండేసి గ్రామాలు చొప్పున చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలియచేశారు.

జీవిత బీమా సంస్థ గృహ నిర్మాణ పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కేంద్రాలకు విస్తరించేస్తుందనీ ఆరంభంలో, విజయవాడ గుంటూరు మధ్య ప్రాంతాన్ని, వాల్తేరు శివార్లను, హైదరాబాద్‌లోని కుకట్‌పల్లి ప్రాంతాన్ని ఎన్నిక చేయటం జరిగిందనీ ఆయన చెప్పారు.

క్రీడలను గురించి మాట్లాడుతూ, శ్రీ రాజనరసింహ, ప్రతిజిల్లా కేంద్రంలోనూ ఒక స్టేడియం నెలకొల్పాలని ప్రభుత్వం లక్ష్యమనీ ఇందు నిమిత్తం అయ్యే ఖర్చులో జాతీయ క్రీడామండలి 25 శాతం అందజేయగలదనీ, ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి 25 శాతం అందజేయగలదనీ చెప్పారు. విగతాది జిల్లా క్రీడామండలులే తమ పాలు వసూలు నుంచి భరించవలసి వుంటుంది. అవసరం అయినప్పుడు జిల్లా క్రీడామండలులకుఆంధ్రప్రదేశ్ క్రీడామండలి బుణాలను అందజేయగలదని అన్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే లాటరీ ద్వారా లభించే మొత్తంనుంచి ప్రతి జిల్లా క్రీడామండలికి రు. 1న్నర లక్షలు ఇవ్వాలని పంకల్పించబడిందని అన్నారు.

చండీఘ. నిర్ణయంపై పెండేకంటి విమర్శ

కర్నూలు, ఫిబ్రవరి 4 :

చండీగఢ్ – సమస్యపై కేంద్రం నిర్ణయం గురించి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య ప్రస్తావించి, దీన్ని బట్టి శ్రీమతి ఇందిరా గాంధీ మైనారిటీ ప్రభుత్వం, అకాలీదల్, కమ్యూనిస్టు పార్టీ, ద్రావిడ మున్నేట్ర కజగంల మద్దతులపై ఆధారపడి నడుస్తున్న విషయం బుజువవుతుందని అన్నారు. ఈ నిర్ణయం ఇదివరకే ప్రకటించి వుండవలసిందని అన్నారు.

కాంగ్రెసు నాయకులు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్, శ్రీమతి తారకేశ్వరీ సిన్హా, శ్రీ అశోక్ మెహతా, మార్చి మొదటి వారంలో, రాయలసీమ ప్రాంతంలో పర్యటించనున్నారని శ్రీ పెండేకంటి చెప్పారు.

వారు, ఆళ్ళగడ్డ, నంద్యాల, నందికొట్కూరు ఆదోని, కర్నూలులలో బహిరంగ సభల్లో ప్రసంగిస్తారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలోను కాంగ్రెసు అడ్డోకు కమిటీలు ఏర్పరచే కార్యక్రమం సాగుతున్నదని చెప్పారు. (స్వ.వి.)

అరబ్ రాజ్యాలకు చైనా సహాయం

చౌ ఎన్ లై హామీ

టోక్యో, ఫిబ్రవరి 4 : అరబ్ రాజ్యాలకు చైనా సహాయం చేస్తుందని, అమెరికన్, ఇజ్రేల్ దురాక్రమణదార్లపై అరబ్ రాజ్యాలు తుది విజయాన్ని సాధించ గలవని చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై హామీ ఇచ్చినట్టు చైనా అధికార వార్తాసంస్థ ప్రకటించింది.

చౌ ఎన్ లై నిన్న పెకింగ్‌లోని సంయుక్త అరబ్ రిపబ్లికు రాయబారిని కలుసుకుని నాసర్‌కు ఇవ్వబలసిందిగా కొరుతూ ఒకలేఖ అందచేశారని కూడా సహచైనా వార్తా సంస్థ తెల్లడించింది.

"మీ పోరాటం న్యాయమైనది. ఇది చాలా కష్టతరమైన పోరాటమైనా, దీర్ఘకాలం సాగేదైనా, అన్ని రకాల అవరోధాలను అధిగమించి, అమెరికన్, ఇజ్రేల్ దురాక్రమణదార్లను వోడించి తుది విజయం సాధిస్తారు. మీ పోరాటాన్ని చైనా గట్టిగా బలపరుస్తోంది" అని చౌ ఎన్ లై ఆ లేఖలో స్పష్టం చేశారు,

సిండికేటు విధానం

మంత్రి జి. సి. వెంకన్న వివరణ

తిరుపతి, ఫిబ్రవరి 4 : సిండికేటు విధానం వల్లనే కాంగ్రెస్ పోతుందని, కమ్యూనిస్టులు బలపడడానికి తోడ్పడ గలదని దేశం నియంతృత్వం పాలవుతుందని మంత్రి శ్రీ జి. సి. వెంకన్న హెచ్చరించారు. రోటరీ క్లబ్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కేవలం శుష్కమైన వాగ్దానం పట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిలింది. దేశభక్తి పేర ప్రజలను వంచించలేము. స్వప్రయోజనపరులమద్దతులతో సిండికేటు ప్రభవం అభివృద్ధిక ఆటంకం కలిగించింది. ఉన్నవారికి లేనివారికి గల వ్యత్యాసాన్ని తగ్గించడం సాధ్యం కానీయలేదు. లక్షలాది ప్రజలు నిత్యజీవిత కనీస అవసరాలకు బాధపడుతున్నారన్నారు. పరిస్థితి తీవ్రతను ప్రధాని శ్రీమతి ఇందిర గుర్తించారు. సోషలిస్టు కార్యక్రమంతో ముందుకు వచ్చారు. బ్యాంకుల జాతీయం ఎలా ప్రయోజనకరమైంది ఆయన వివరించారు. తప్పుడు ప్రచారంకు మోసపోవదు అన్నారు. పట్టణ ఆస్తులపై పరిమితుల విధింపు విషయం పేర్కొన్నారు.

మనం బాగుపడాలంటే ఏండకు అగోడుగు పట్టాలర్రా-

సంబరాల రాంబాబు

కేసరి మరాటా ట్రస్టీ శ్రీ విష్ణు మోడక్ కాలధర్మం

పూనా, ఫిబ్రవరి 4: కేసరి మరాటా సంస్థ ధర్మకర్త, లోకమాన్య బాలగంగాధర తిలకు అనుయాయులలో ప్రముఖుడు అయిన శ్రీ శివరాం విష్ణుమోడకు గుండె పోటువల్ల నిన్న సాయంకాలం మృతి చెందారు. ఆయన వయస్సు 71 సంవత్సరాలు.

శ్రీ మోడకు ఒకప్పుడు అఖిలభారతీయ హిందూమహాసభ రాష్ట్ర సంఘ కార్యవర్గంలో సభ్యుడుగా ఉన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో రెండు సార్లు జైలుకు వెళ్లారు. తరువాత లోకమాయ స్వరాజ్య పక్షంలో చేరారు. వీర సవర్కార్‌కు, ఆర్. ఎస్. ఎస్. వ్యవస్థాపకులు హెడ్గెవార్‌కు చాలా సన్నిహితుడుగా ఉండేవారు. మోడకు మంచి వక్త. 1959 లో కేసరి మరాటా సంస్థ ధర్మకర్తలలో ఒకరుగా చేరారు. ఈయనకు భార్య ఉన్నది.



పొగ ఇప్పుడు అంటువ్యాధిగా ప్రాకుతున్నది. మీకు, మీ కుటుంబానికి కూడా పొగ ప్రమాదకరమైనదిగా పరిణమించవచ్చు. మీ ఆరోగ్యాన్ని చెడగొట్టి, ఇతర వ్యాధులకు ఆది దారి చేకూర్చవచ్చు. సర్వదా సాల్‌జాన్‌ను మీవద్ద వుంచుకోండి. పొగను నిరోధించడంలో సాల్‌జాన్ పేరెన్నిక గాంచినందున పొగ పోకినవారు సాల్‌జాన్‌నే ముఖ్యంగా కోరుతున్నారు. జాగ్రత్త వహించుకోండి–సాల్‌జాన్–పొగ, దానివంటి ఇతర వ్యాధులను సమర్థంగా నిరోధించగలదు.

వర్ణరంజితమైన సాల్‌జాన్ పొగను నిరోధించడంలో శక్తివంతమైనది.

స్మిత్, స్టాన్‌స్ట్రీట్‌వారి ఉత్పత్తి

సిద్ధాంతాల ప్రాతిపదిక పై కాంగ్రెస్‌లో చీలికరాలేదు

జయప్రకాశ్ భావం దేశంలో రాజకీయ సుస్థిరతకు మార్గాలు కనుగొనాలనిసూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 : దేశంలో రాజకీయ సుస్థిరతకు పద్ధతులను కనుగొనవలసి ఉన్నదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ నిన్నరాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు. ఈ సభను అంతర్జాతీయ వ్యవహారాల భారతీయ మండలి ఏర్పాటు చేసింది.

కాంగ్రెస్‌లో చీలిక సిద్ధాంతాల ప్రాతిపదికపై వచ్చినది కాదన్నారు.

శ్రీమతి గాంధికి వెజారిటి లేదని, ఆమె మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడగాని, వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకు ప్రతిపక్షాల ఎద్దతుతో పరిపాలించడంగాని చేయవలసి ఉన్నదన్నారు. 1972 ఎన్నికల తర్వాత అధికారంలో పాలు లేకుండా ఎవ్వరూ మద్దతు యివ్వరన్నారు.

1967 ఎన్నికల తర్వాత బీహార్‌లో ఎనిమిది ప్రభుత్వాలు ఏర్పడ్డాయనీ, ఒకటారి మధ్యంతర ఎన్నికలుకూడా జరిగాయనీ, యిందు వలన జరుగనియరాదనీ, అన్నారు. హర్యానా, యు. పి., పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలుకూడా క్లిష్ట పరిస్థితులనుఎదుర్కొంటున్నాయన్నారు సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పద్ధతులు లేనివారు, ఉన్న ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రయత్నాలు చేయుచున్నారన్నారు. పార్టి ఫిరాయింపులు పెరుగనని, నీటిని చట్టం రిత్యా నిరోధించాలని ఆయన అన్నారు.

ఖర్చులు అవినీతికి స్థానం లేకుండా చేసే విధంగా ఎన్నికల చట్టాన్ని సవరించాలని శ్రీ జయ్ ప్రకాష్ కోరారు. ఈ విషయాన్ని పరిశీలించడానికి పార్లమెంటు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఏ పార్టీకీ కంట్రోలు లేని ఇండిపెండెంట్లను ఎన్నికలలో పోటి చేయనీయరాదనీ, పార్టీల ప్రాతిపదికపై ఎన్నికలు జరగాలనీ అన్నారు.

కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలను పరిశీలించే ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడానికి రాజ్యాంగాన్ని సవరించాలని ఆయన సూచించారు.

వండీసుర్, నైనూరు–మహారాష్ట్ర సరిహద్దు వంటి సమస్యలను రాజకీయంగా పరిష్కరించ వలసిరావచ్చనీ, రాజకీయాలలో నిమిత్తం లేకుండా, కేంద్రం పార్లమెంటు సభ్యులతోను, నిపుణులతోను ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు.

పరిపాలన యంత్రాంగం ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా లేదనీ, విద్య విధానాన్ని మార్చాలనీ ప్రజాని చెప్పడం జాగు రెజంటూ, పరిపాలనా పద్ధతిని విద్య విధానాన్ని మార్చడానికి ఆరు నెలల్లోగా ముందుకు రావాలని శ్రీ జయ్ ప్రకాష్ కోరారు.

అన్నిరకాల వ్యక్తికీ రాజకీయాలలో సమాన హక్కు లేకుండా ఉండేటట్లు న్యాయాలు, పారిశ్రామిక అభివృద్ధి సంస్థలను నెలకొల్పాలని ఆయన కోరారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ. 7.00 మ. 1.50, సా. 7.00. ఆంగ్లంలో వార్తలు : ఉ. 6.40, 8.15 మ. 1.30, సా. 6. రా. 9.00 10.30

శుక్రవారం, ఫిబ్రవరి 6

హైదరాబాదు–ఎ

405.4 మీ

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 గాంధిమార్గం 7.40 స్వర వల్లరి 7.45 సుప్రభాతం 7.55 సూక్తి ముక్తావళి 8.30 ఉమా శ్రీనివాసన్

మ. పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 తరుణిమండలి 1.40 చిత్ర సీమ 2.00 లలిత సంగీతం

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 కుటుంబ నియంత్రణ 7.30 చిత్ర సీమ 7.45 రసమంజరి 8.15 ఉమా శ్రీనివాసన్ 8.45 లలిత సంగీతం 9.15 విజయవాడ వలె 9.30 క్లారినెట్ 10.35 జన గణ మన.

హైదరాబాద్–బి

కడప 333. మీ

విశాఖపట్నం 322.6 మీ

సా. 5.55 నుండ రా. 10.35 వరకు

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత్ 7.00 గోవిందరావు దంతాలె మ. 2.00 హిందూస్థానీ సంగీతం 2.20 నిలయ విద్యాసుడు 2.30 గోవిందరావు దంతాలె

. 8.30 సుగం సంగీతం 9.00 చిత్రపటాలే 10.00 గోవిందరావు దంతాలె జన గణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 గాంధిమార్గం 7.40 వయోలిన్ 8.30 హైదరాబాద్ వలె

మ. 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 తరుణిమండలి 1.40 పసిపిల్లలు

సా. 5.30 వయోలిన్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పద్యపఠనం 6.30 చిత్ర తరంగిణి 7.15 పంటసీమల 7.45 రసమంజరి 8.15 వాద్య బృందం 9.15 రూపకం 9.30 హైదరాబాద్ వలె 10.35 జన గణ మన.

మద్రాసు–ఎ

ం ఉ. 6.00 వందేమాతరం 6.45 వాద్య స్వరం 7.30 గాంధి అంజలి 8.00 రాగం, తానం, పల్లవి 8.45 చిత్రగానం 9.15 విజయలక్ష్మి నటరాజన్ 45 వాద్య సంగీతం 10.00 నాదస్వరం 10.30 మధుర గీతం

మ. 12.00 గాత్రం 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా. 6.30 వాద్యగోష్ఠి 8.15 విజయలక్ష్మి నటరాజన్ 9.15 డి. కె. పట్టమ్మాల్ 11.00 జన గణ మన.

తలతిక్కపెళ్లాలకు- రిమ్మతిరుగుడు మందు! కోరి కోరి నమ్ము కట్టుకున్నావు- నీ కొంగున ముడి వేయాలనుకున్నావు- మచ్చెమనుకున్నా- నీ బాబే మనుకున్నా మూడు ముళ్లు వేసిన- మొగుణ్ణే! మొగుణ్ణే!

తల్లా? పెళ్లామా

N.T.రామారావు, త్రివిక్రమరావు

నేడే చూడండి!



జయంతి. విజయలలిత. రాజ్‌కుమార్. ఉదయకుమార్

ఆంధ్ర సీడెడ్: మోహన్ రిలీజ్

2 వ వారం నెల్లూరు ... న్యూటాకీస్

నేడే రాజమండ్రి ... విజయా

త్వరలో

మండపేట ... శ్రీకృష్ణ * పాలకొల్లు ... శ్రీరామా

తాడేపల్లిగూడెం * తణుకు

నేడే విడుదల



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 5 67 & 322